


పాక్ చేతిలో ‘ట్రంప్’కార్డు!
4 లో..

# నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784



## రిపోర్టర్లు కావలెను
పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేటి ప్రభాత సూర్య తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.

**అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం.**

మరిన్ని వివరాలకు సంప్రదించగలరు.

**9100900918**
**9100900931**



ప్రచురణ : హైదరాబాద్ | ఎడిటర్ : పోలగోని రాజేశ్ | శుక్రవారం | 01 - 08- 2025 | సంపుటి : 1 | సంచిక : 60 | పేజీలు : 8 | వెల : 4/-


## పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల భవితవ్యం
# స్పీకర్ చేతిలో స్విచ్
### పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌దే తుది నిర్ణయం

- 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందే
- ఫిరాయింపులపై పార్లమెంట్ సమీక్షించాలి
- బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీం తీర్పు

**నేటి ప్రభాత సూర్య- తెలంగాణ బ్యూరో :**
తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పిటిషన్‌ను అనుమతించిన సుప్రీం ధర్మాసనం.. వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. అయితే, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రీం కోర్టు వేటు వేయాలంటూ బీఆర్ఎస్ చేసిన విజ్ఞప్తిని సీజేఐ గవాయ్ తోసిపుచ్చారు. అదే సమయంలో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించాలనే అంశంపై పార్లమెంట్ నిర్ణయం తీసుకోవాలని సీజేఐ గవాయ్ ఆదేశించారు. కాగా, ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపుల కేసుపై సుప్రీంకోర్టులో సుదీర్ఘ వాదనలు జరిగాయి. స్పీకర్ తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలనే అంశంలో కోర్టులు జోక్యం చేసుకోవచ్చా లేదా అనే దానిపై సుప్రీంకోర్టులో సుదీర్ఘ వాదనలు నడిచాయి. ఈ వాదనల అనంతరం ఈ ఏడాది ఏప్రిల్ 3వ తేదీన జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు రిజర్వ్ చేసింది. బిఆర్ఎస్ నుంచి పార్టీ మారిన 10 ఎమ్మెల్యేలపై

మిగతా 2వ పేజీలో..



### సుప్రీం తీర్పుపై నిపుణులతో చర్చించి నిర్ణయం
స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టీకరణ
3 లో..



2 లో..

### తీర్పును స్వాగతించిన కెటిఆర్
3 నెలల్లో ఉప ఎన్నికలు తప్పవని వ్యాఖ్య



3 లో..

### మీరు చెప్పే రాజ్యాంగాన్ని ఆచరిస్తారా?
సుప్రీం తీర్పుపై రాహుల్‌కు హరీష్ రావు ప్రశ్న



2 లో..

### స్వాగతించిన తెలంగాణ బిజెపి

# 15 నెలలు, 115 మంది!

- కాళేశ్వరం ప్రాజెక్టుపై ముగిసిన దర్యాప్తు
- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక సమర్పణ
- కెసిఆర్, ఈటెల, హరీష్, తదితరులపై విచారణ
- ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన కమిషన్



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**
కాళేశ్వరంపై విచారణ చేపట్టిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికను సమర్పించింది. నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు నివేదిక అందజేసింది. 2024 మార్చి 14న కమిషన్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 15 నెలల పాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించి విచారించింది. ఇందులో కెసిఆర్, హరీష్ రావు, ఈటెల రాజేదర్ సహా నీటిపారుదల శాఖ అధికారులను విచారించింది. 115 మందిని విచారణ చేసి సాక్ష్యాలు నమోదు చేసింది. కమిషన్ నివేదికతో రాహుల్ బొజ్జా సచివాలయానికి బయల్దేరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుకు నివేదిక అందించనున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ 2023 ఆఖర్లో కుంగడం, పియర్స్ దెబ్బతినడంతో పాటు- అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఉత్పన్నమయ్యాయి. 2023 డిసెంబరులో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం... మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడం, మిగిలిన బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఏర్పడటంపై విజిలెన్స్ విచారణతోపాటు- నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్‌ఏ)తో అధ్యయనం చేయించింది. లోపాలు తీవ్రంగా ఉన్నట్లు విజిలెన్స్ ప్రాథమిక నివేదిక సమర్పించింది. అసెంబ్లీలో చర్చ సందర్భంగా న్యాయ విచారణకు ఆదేశిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతోపాటు వెంటనే కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు

మిగతా 2వ పేజీలో..





## సిగాచి ప్రమాదంపై హైకోర్టులో పిల్
ప్రభుత్వానికి నోటీసులు జారీ

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**
సంగారెడ్డి సిగాచి పరిశ్రమ ప్రమాదంపై హైకోర్టులో పిల్ దాఖలైంది. సిగాచి పరిశ్రమ ప్రమాదంపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో కౌంటర్ దాఖలుచేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. సిగాచిపై న్యాయవాది కె.బాబూరావు పిల్ దాఖలు చేశారు. పరిశ్రమలో భద్రతా

మిగతా 3లో..



## ఎన్డీఏకు పన్నీర్ సెల్వం గుడ్‌బై

**చెన్నై:**
తమిళ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. దివంగత నేత జయలలితకు అత్యంత నమ్మకస్థుడుగా ఉన్నమాజీ ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం ఎన్డీయే నుంచి వైదొలగారు. ఈ మేరకు మాజీ మంత్రి, సెల్వంకు నమ్మినబంటు రామచంద్రన్ ప్రకటించారు. ఆయన

మిగతా 3లో..

## స్పీకర్‌కు సుప్రీం సూచనలు మాత్రమే చేసింది

- గతంలో ఫిరాయింపులను మరిచిన బిఆర్ఎస్
- మీడియా సమావేశంలో మండిపడ్డ అద్దంకి



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**
ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ అధికారాలను సుప్రీంకోర్టు ప్రశ్నించలేదని, కేవలం సూచనలు మాత్రమే చేసిందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. దీనిపై ఎవరికి వారు వక్ర భాష్యాలు చెబుతున్నారని అన్నారు. సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. సభాహక్కులు కాపాడేది కేవలం స్పీకర్ మాత్రమేనని సుప్రీంకోర్టు తేల్చి చెప్పిందన్నారు. తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందంటూ భారత రాష్ట్ర సమితి నాయకులు తెలివి తక్కువగా

మిగతా 2వ పేజీలో..



## సమగ్రమైన క్రీడా విధానం

- సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు రూపకల్పన
- క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

**వనపర్తి- నేటి ప్రభాత సూర్య :**
సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు సమగ్రమైన తెలంగాణ క్రీడా విధానం 2025 ను రూపొందించామని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం వనపర్తి నియోజకవర్గం ఆత్మకూరు కేంద్రంలో స్పోర్ట్స్ కాంక్లేవ్ పోస్టర్ ను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ- చైర్మన్ శివసేన రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దశాబ్ద కాలం నుండి విస్మరించబడ్డ క్రీడా రంగం సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లో వేగవంతంగా పనిచేస్తూ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కృషి జరుగుతోందని అన్నారు. తాను క్రీడల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మొత్తం మొట్టమొదటి క్యాబినెట్

మిగతా 2వ పేజీలో..

## దేశ ప్రయోజనాలపై రాజీపడం

- ట్రంప్ వాణిజ్య సుంకాలపై పీయూష్ గోయల్
- లోక్‌సభలో ప్రకటించిన కేంద్రమంత్రి




**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**
దేశ ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోనున్నట్లు- వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ఆగస్టు 1 నుంచి భారత వస్తువులపై 25శాతం టారిఫ్ విధిస్తున్నట్లు అమెరికా అధ్య క్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై.. లోక్‌సభలో పీయూష్ గోయల్ మాట్లాడారు. ఈ టారిఫ్ ప్రభావాలను ప్రభుత్వం అధ్యయనం చేస్తోందన్నారు. భారత ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు.గత కొన్ని నెలలుగా భారత్-అమెరికా రెండు దేశాలు సమతుల్య,పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుపుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం రైతులు, చిన్న వ్యాపారులు, ఎంఎంఈలు వంటి వర్గాల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా భావిస్తోందని గోయల్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై అనూహ్యంగా భారీ టారిఫ్ బాంబు విసిరారు. భారత దిగుమతులపై ఏకంగా 25 శాతం సుంకాలు బాదారు. అంతేగాక వీటికి అదనంగా రష్యాతో వర్తకం చేస్తున్నందుకు భారత్‌పై ప్రత్యేకంగా జరిమానా కూడా విధించనున్నట్లు పేర్కొన్నారు. ఆ మొత్తం ఎంతన్నది పేర్కొనలేదు. ఈ నిర్ణయాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించారు. తన సోషల్ మీడియా హ్యాండిల్ ’ట్రూత్ సోషల్’లో బుధవారం ఈ మేరకు ఆయన పలు పోస్టులు పెట్టారు. అమెరికాతో భారత వర్తక విధానాలు, నిబంధనలను అత్యంత దారుణమైనవిగా అభివర్ణించారు. భారత్ మా మిత్ర దేశమే. కానీ వర్తక, వాణిజ్య సంబంధాల విషయంలో ఆ దేశంతో అంతా

మిగతా 2వ పేజీలో..

## సరోగసి పేరుతో మోసాలు ‘సృష్టి’
రిమాండ్ రిపోర్టులో వెల్లడించిన పోలీసులు

**హైదరాబాద్- నీలగిరివార్త :**



సృష్టి యూనివర్సల్ ఫెర్టిలిటీ సెంటర్ ముసుగులో దారుణాలు సాగించిన డాక్టర్ నమ్రత కేసులో అనేక అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. ఐవిఎఫ్ కోసం వచ్చిన వారిని సరోగసీ వైపు దారిమళ్లించి లక్షలు దండుకున్నట్లు గుర్తించారు. నమ్రతను 5 రోజుల పోలీసు కస్టడీకి కోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించిన కీలక అంశాలను పోలీసులు రిమాండ్ రిపోర్టులో వెల్లడించారు. సరోగసీ చేయక పోయినా చేసినట్లు

మిగతా 2వ పేజీలో..



## నలుగురు కొత్త జడ్జిల ప్రమాణం

- ప్రమాణ స్వీకారం చేయించిన చీఫ్ జస్టిస్

2 లో..

# రోహింగ్యాలు చొరబాటుదారులా.. శరణార్థులా?

**కేంద్రాన్ని ప్రశ్నించిన సుప్రీం ధర్మాసనం**



**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**
రోహింగ్యాల విషయమై కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆసక్తికర ప్రశ్నలు అడిగింది. రోహింగ్యాల విషయంలో దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. రోహింగ్యాలను శరణార్థులుగా ప్రకటించేందుకు అర్హులేనా? అని ప్రశ్నించిన సుప్రీంకోర్టు.. అసలు రోహింగ్యాలు చొరబాటుదారులో.. శరణార్థులో తేల్చాలని ఆదేశించింది. ఒకవేళ రోహింగ్యాలు చొరబాటుదారులైతే బహిష్కరిస్తున్నారా? అని కేంద్రాన్ని సూటిగా ప్రశ్నించింది. అంతేకాదు, రోహింగ్యాల బహిష్కరణకు కేంద్రం, రాష్ట్రాలు తీసుకున్న చర్యలేంటని కూడా అత్యున్నత న్యాయస్థానం కేంద్రాన్ని కోరింది. న్యాయమూర్తులు సూర్యకాంత్, దీపంకర్ దత్తా ఇంకా ఎన్.కోటీశ్వర్ సింగ్ లతో కూడిన బెంచ్ ఈ అంశంపై విచారణ జరిపింది. రోహింగ్యాలు చొరబాటుదారులో.. శరణార్థులో తేలాక ఇతర సమస్యలు, పర్యవసానాల గురించి మాట్లాడవచ్చని అభిప్రాయపడింది. ఒకవేళ రోహింగ్యాలు శరణార్థులుగా ప్రకటిస్తే, వారికి ఏ రక్షణలు లేదా హక్కులు ఉన్నాయో చెప్పాలని బెంచ్ ప్రశ్నించింది. అక్రమ వలసదారులైతే, వారిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బహిష్కరించే చర్య సరైనదేనా? వారిని నిరవధికంగా నిర్బంధించడం లేదా బెయిల్‌పై విడుదల చేయవచ్చా.. అని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. రోహింగ్యాల నిర్బంధమే కీలక అంశమని పిటిషనర్ల తరఫున న్యాయవాది న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న ధర్మాసనం.. రోహింగ్యాలకు సంబంధించి దాఖలైన అనేక పిటిషన్లను మూడు విభాగాలుగా విభజించి విచారణ చేపడతామని పేర్కొంది. ప్రతి బుధవారం వీటిని విచారించేందుకు సమయాన్ని కేటాయిస్తామని పేర్కొంది. కాగా, రోహింగ్యాలు దేశంలో 12 రాష్ట్రాల్లో నివసిస్తున్నట్టు- కేంద్ర ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. తెలంగాణ, ఢిల్లీ, యూపీ, వెస్ట్ బెంగాల్, తమిళనాడులో అధికంగా, మరికొన్ని రాష్ట్రాల్లో తక్కువగా రోహింగ్యాలు ఉన్నట్టు- సమాచారం.



## నలుగురు కొత్త జడ్జిల ప్రమాణం

**ప్రమాణ స్వీకారం చేయించిన చీఫ్ జస్టిస్**

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** తెలంగాణ హైకోర్టులో కొత్తగా నియమితులైన నలుగురు జడ్జిలు ప్రమాణ స్వీకారం చేశారు. చీఫ్ జస్టిస్ వీరితో ప్రమాణం చేయించారు. జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్, జస్టిస్ రామకృష్ణా రెడ్డి, జస్టిస్ సుద్దాల చలపతిరావు, జస్టిస్ గౌస్ మీరా మొహియుద్దీన్‌తో సీజే జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ ప్రమాణం చేయించారు. హైకోర్టులో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు న్యాయమూర్తులు, లాయర్లు హాజరయ్యారు. హైకోర్టులో లాయర్లుగా ఉన్న ఈ నలుగురిని జడ్జిలుగా నియమించాలంటూ సుప్రీంకోర్టు కొలీజియం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. దీంతో వారి నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 28న ఆమోదముద్రవేశారు. దీంతో రాష్ట్ర హైకోర్టులో జడ్జిల సంఖ్య 30కి చేరింది. మొత్తం 42 మంది జడ్జిలు ఉండాలి.

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తీర్పు

**స్వాగతించిన తెలంగాణ బిజెపి**



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును బిజెపి స్వాగతించింది. ఈ తీర్పను తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు స్పందించారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలన్న తీర్పును తాము స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ఈ తీర్పు మంచి పరిణామమన్నారు. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్‌లు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించాయని విమర్శించారు. కాంగ్రెస్ చేపట్టనున్న జనహిత పాదయాత్రపై రామచందర్‌రావు స్పందిస్తూ.. ఆ పార్టీ జనహిత పాదయాత్ర చేస్తోందో? జనాల్ని మోసం చేసే పాదయాత్ర చేస్తుందో చెప్పాలన్నారు. ఆరు గ్యారెంటీ-లు, డిక్లరేషన్లు, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చిందో తెలుపుతూ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శ్వేతపత్రం విడుదల చేస్తేనే కాంగ్రెస్‌కు పాదయాత్ర చేసే నైతిక హక్కు ఉంటు-ందన్నారు. అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేస్తోందని విమర్శించారు.




## తిరుమలలో రీల్స్ చేస్తే కఠిన చర్యలు

**హెచ్చరించిన టిటిడి అధికారులు**

**నేటి ప్రభాత సూర్య డెస్క్ :** రీల్స్ పిచ్చిలో కొందరు తిరుమల పవిత్రతకు భంగం కలిగిస్తున్నారు. అలాగే స్వామికి అపచారం చేస్తున్నారు. దీనిపై టిటిడి తీవ్రంగా స్పందించింది. ఇలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. తిరుమల శ్రీవారి ఆలయం ముందు, మాడ వీధుల్లో కొంతమంది వెకిలి చేష్టలు, డ్యాన్స్‌లతో సోషల్ మీడియా రీల్స్ చేస్తుండటంపై తిరుమల తిరుపతి దేవస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి వీడియోలు చిత్రీకరించేవారిని తితిదే విజిలెన్స్ సిబ్బంది గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించింది. భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఈ తరహా చర్యలు ఆధ్యాత్మిక వాతావరణానికి విఘాతం కలిగిస్తున్నాయని తితిదే పేర్కొంది. పవిత్రమైన క్షేత్రంలో ఇలాంటి అభ్యంతరకర, అసభ్యకర చర్యలు అనుచితమని.. ఇక్కడ కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కావాలని సూచించింది. తిరుమల క్షేత్రం భక్తి, ఆరాధనలకు నిలయమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని పేర్కొంది. శ్రీవారి దర్శనార్థం వచ్చే లక్షలాది మంది భక్తుల మనోభావాల పట్ల గౌరవం చూపడం ప్రతి ఒక్కరి బాధ్యత అని.. క్షేత్ర పవిత్రతకు భంగం కలిగేలా వ్యవహరించే వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడతామని తితిదే తెలిపింది.

## మంచిరేవులలో చిక్కిన చిరుత



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** గత 12 రోజులుగా అధికారులకు కంటి మీద కునుకు లేకుండా చేసిన చిరుతపులి ఎట్టకేలకు చిక్కింది. మంచిరేవులలో ఏర్పాటు- చేసిన బోనులో చిరుత పడిందని అధికారులు ప్రకటించారు. దీనిని నల్లమల్ల అడవిలో వదిలిపెట్టనున్నట్లు- తెలిపారు. నగర శివారులో గత రెండు వారాలుగా చిరుత సంచారం జనాలను భయాందోళనకు గురి చేస్తూ వచ్చింది. మృగవని పార్క్ గ్రేహౌండ్స్ పరిధిలో చిరుత సంచారం కలకలం రేపింది. దీనిని బంధించేందుకు 8 ట్రాప్ కెమెరాలు, 4 బోనులు ఏర్పాటు- చేశారు అధికారుల. అయినా అది చిక్కకుండా అధికారులను ముప్పు తిప్పలు పెట్టింది. ఈ క్రమంలో గత అర్ధరాత్రి దాటాక మొయినాబాద్ ఎకోటిక్ పార్క్‌లో ఏర్పాటు- చేసిన బోనులో చిరుత చిక్కింది. దీనిని నల్లమల అటవీ ప్రాంతంలో వదిలి పెడతామని అధికారులు తెలిపారు.

## స్పీకర్ చేతిలో స్విచ్!

మొదటిపేజీ తరువాయి..

అనర్హత చర్యలను వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోపు నిర్ణయించాలని సూచించింది. ఏ ఎమ్మెల్యే అయినా.. స్పీకర్ పక్రియను పొడిగించాలని అడగకూడదు. అలా చేస్తే స్పీకర్ ప్రతికూల నిర్ణయాలు తీసుకోవచ్చు. రాజకీయ ఫిరాయింపులు జాతీయ చర్చనీయాంశంగా మారింది. దాన్ని అరికట్టకపోతే.. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే శక్తి దానికి ఉందని వ్యాఖ్యానించారు. వివిధ సందర్భాల్లో ఈ అంశంపై పార్లమెంటులో చేసిన వివిధ ప్రసంగాలను కూడా పరిశీలించాం. రాజేష్ పైలట్.. దేవేంద్ర నాథ్ మున్షి లాగా.. అనర్హత చర్యలపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడం కోర్టుల ముందు జాప్యాన్ని నివారించడమే. పార్టీ మారిన వారిపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు కట్టబెట్టారు. ఆర్టికల్స్ 136, 226, 227 లకు సంబంధించి న్యాయ సమీక్ష అధికారాలు చాలా పరిమితంగా ఉన్నాయి. తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాల్లో జోక్యం చేసుకోవడంలో డివిజన్ బెంచ్ తప్పు చేసింది. స్పీకర్ ఒక న్యాయనిర్ణేత అధికారిగా వ్యవహరిస్తూనే హైకోర్టు, సుప్రీంకోర్టు అధికార పరిధికి లోబడి ఉండే ట్రిబ్యునల్‌గా వ్యవహరిస్తారని తీర్పులో ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ 2014 నవంబర్ 22న తీర్పును పక్కన పెడుతున్నాము. ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్‌లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఇటువంటి చర్యలు సంవత్సరాల తరబడి సాగడం అర్థరహితంగా అని పేర్కొంది. ఈ అంశంపై సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసిన తర్వాత మాత్రమే స్పీకర్ ఎమ్మెల్యేలకు నోటీసు జారీ చేయడం దురదృష్టకరం అని వ్యాఖ్యానించింది. అపరేషన్ సక్సెస్.. పేషెంట్ డైడ్' అన్న సూత్రం వర్తించకూడదని వ్యాఖ్యానించింది.ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్‌లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాలి. ఇలాంటి చర్యలు ఏళ్ల తరబడి సాగడం వల్ల అర్థరహితంగా మారుతుందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ తాము దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్దిష్ట గడువులోగా నిర్ణయం తీసుకొనేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి, ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యేలు పాడికౌశిక్‌రెడ్డి, కేపీవివేకానంద, జి.జగదీశ్‌రెడ్డి, పల్లారాజేశ్వర్‌రెడ్డి, చింతా ప్రభాకర్, కల్వకుంట్ల సంజయ్, భాజపా శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వేర్వేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ ఏడాది జనవరి 15న దాఖలు చేసిన పిటిషన్లు సుప్రీంకోర్టులో తొమ్మిదిసార్లు విచారణకు వచ్చాయి. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం అన్ని పక్షాల వాదనలు విన్న తర్వాత ఏప్రిల్ 3న తీర్పును రిజర్వు చేసింది. ఇందులో ప్రతివాదులుగా తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యేలు పి.శ్రీనివాసరెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, ఎ.గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్‌లు ఉన్నారు. సుదీర్ఘ వాదనల అనంతరం గురువారం తీర్పు వెలువడింది. దీనిని బిఆర్ఎస్ నేతలు స్వాగతించాలి.

## తీర్పును స్వాగతించిన కెటిఆర్

**3 నెలల్లో ఉప ఎన్నికలు తప్పవని వ్యాఖ్య**



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** 'సత్యమేవ జయతే' అని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. తెలంగాణలో పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హతపై 3 నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన ఈమేరకు స్పందించారు. సర్వోన్నత న్యాయస్థానం తీర్పును భారత రాష్ట్ర సమితి స్వాగతిస్తోందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడిన సీజేఐకి దన్యవాదాలు తెలిపారు. రాహుల్ గాంధీ చెప్పే పాంచ్ న్యాయ సూత్రకు కట్టుబడి ఉండాలి. చట్టవిరుద్ధంగా 10 మంది పార్టీ మారారని చెప్పేందుకు దర్యాప్తు అవసరం లేదు. కష్ట సమయాల్లో మాతో నిలిచిన భారత రాష్ట్ర సమితి లీగల్ టీమ్‌కు ధన్యవాదాలు. 10 నియోజకవర్గాల్లో ఉపఎన్నికకు 3 నెలల సమయం ఉంది. పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని కేటీఆర్ పేర్కొన్నారు. దేశం యొక్క ప్రజాస్వామ్య నిర్మాణం హానికరమైన పద్ధతుల ద్వారా క్షీణించకుండా చూసుకున్నందుకు గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తికి మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాలను పటిష్టం చేయాలని, ఫిరాయింపులపై ఆటోమేటిక్ రద్దు చేయాలని తన పంచ న్యాయ్‌లో వాదించిన రాహుల్ గాంధీ ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తారని ఆశిస్తున్నాను. మిస్టర్ గాంధీ, మీ స్వంత ఉపదేశాలకు కట్టుబడి ఉండమని నేను మీకు చెబుతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.గౌరవనీయులైన స్పీకర్ పదవిని మీరు, మీ పార్టీ భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడానికి ఉపయోగించుకోరని నేను ఆశిస్తున్నాను. ఈ 10 మంది ఎమ్మెల్యేలు అక్రమంగా కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రతిరోజూ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని అంగీకరించడానికి పెద్దగా పరిశోధన అవసరం లేదు అని కేటీఆర్ తెలిపారు.

# సమగ్రమైన క్రీడా విధానం

మొదటిపేజీ తరువాయి..

సమావేశంలోనే క్రీడారంగం ఆమోదింపబడటం ఒక క్రీడాకారుడిగా తనకి ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు.దీర్ఘకాలిక క్రీడల అభివృద్ధి కొరకు ఉద్దేశించబడ్డాయి ఈ నూతన క్రీడా విధానాన్ని పటిష్టంగా పకడ్బందీగా అమలు చేయడానికి దేశవ్యాప్తంగా ఉన్న వివిధ క్రీడారంగా నిష్ణాతులు వివిధ క్రీడా సమాఖ్యల ప్రతినిధుల తో కలిసి విస్తృత స్థాయిలో ఈ స్పోర్ట్స్ కాంక్లేవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడా విధానం2025 తెలంగాణ క్రీడా రంగానికి ఒక నూతన వరవడిని సాధించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ క్రీడా రంగానికి క్రీడాకారులకు మంచి భవిష్యత్తును అంద జేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడానికి, మట్టిలో మాణిక్యాల ను గుర్తించి వారిని ప్రపంచ ఛాంపియన్లుగా ఇది ఈ క్రీడా విధానం ఎంతో దోహదం చేస్తుందని ఆయన అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, నూతన క్రీడా విధానంతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ- బాధ్యతలు మరింత విస్తరించబోతున్నాయని వివిధ శాఖల సమన్వయంతో విస్తృతంగా క్రీడా కార్యక్రమాలను నిర్వహించడానికి, క్రీడాకారుల ను ప్రోత్సహించడానికి బహుముఖంగా తెలంగాణ స్పోర్ట్స్ తాటి సేవలు అందజేయడానికి ఈ విధానం ఎంతగానో దోహదం చేస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారి కృషి వల్ల తెలంగాణ క్రీడారంగ ముఖచిత్రమే మారిపోతుందని ఆయన వివరించారు. ఒక ఏడాదికాలంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ తరఫున ఎన్నో జాతీయ అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలు నిర్వహించామని, రానున్న రోజుల్లో ఈ కృషిని మరింత రెట్టింపు ఉత్సాహంతో కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ- చైర్మన్ రహమతుల్లా స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## 15 నెలలు, 115 మంది!

మొదటిపేజీ తరువాయి..

విశ్రాంత న్యాయమూర్తి, భారతదేశ మొదటి లోక్‌పాల్‌గా 2019 నుంచి 2022 వరకు పనిచేసిన జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో కమిషన్‌ను ఏర్పాటు- చేసింది. జులై ఆఖరులోగా నివేదిక ఇవ్వాలని పేర్కొంది. అయితే కమిషన్ ఏర్పాటు ఉత్తర్వులు జస్టిస్ ఘోష్‌కు ఏప్రిల్‌లో అందగా, మే నెల నుంచి కార్యకలాపాలు ప్రారంభించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పరిశీలించడంతోపాటు- ఎక్కువ మందిని విచారించాల్సి రావడం, క్రాస్ ఎగ్జామినేషన్, విజిలెన్స్, ఎన్డీఎస్‌ఏ నివేదికల పరిశీలన.. ఇలా పలు కారణాలతో కమిషన్ గడువును ప్రభుత్వం పొడిగిస్తూ వచ్చింది. ఇవాళ జస్టిస్ పీసీ ఘోష్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

# రైల్వేలపై సమాచారహక్కు చట్టం కింద ఆరా

- విభజన చట్టం ప్రకారం కాజీపేట రైల్వే కోచ్
- ఎపికి విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**
సమాచార హక్కు కింద అడిగిన ప్రశ్నకు రైల్వే మంత్రిత్వ శాఖ నుంచి సమాధానం వచ్చింది. ఏపీ తెలంగాణ రెండు రాష్ట్రాలుగా విడిపోయి దాదాపు దశాబ్ధకాలం దాటేసింది. ఈ క్రమంలో రెండు రాష్ట్రాలకు ఏం దక్కింది అనే ప్రశ్నకు రైల్వేల నుంచి వివరణ వచ్చింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం అమలులో భాగంగా.. రైల్వే మంత్రిత్వ శాఖ విశాఖపట్నంలో రైల్వే జోన్ ఏర్పాటు- చేస్తోందని వెల్లడించింది. ఇదే క్రమంలో తెలంగాణలోని కాజీపేటలో రైల్వే కేచ్ ఫ్యాక్టరీని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు బదులిచ్చింది. దీనికి తోడు ఏపీ రాజధాని అమరావతిని ఇతర ప్రాంతాలతో కలిపేందుకు రైల్వే స్టేషన్లను నిర్మించనున్నట్లు ప్రకటించింది. ఈ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు స్టార్ట్ అయినట్లు రైల్వే శాఖ వెల్లడించింది. రైల్వే బోర్డు జాయింట్ డైరెక్టర్ సునీల్ ప్రభాత్ వివరాలను అందిస్తూ.. చట్టంలోని మౌలిక సదుపాయాలకు సంబంధించిన షెడ్యూల్ 13లోని 8, 10 ,11 అంశాలు మంత్రిత్వ శాఖకు సంబంధించినవని.. ఈ ప్రాజెక్టుల అమలు ప్రస్తుతం వివిధ దశల్లో ఉందని స్పష్టం చేశారు. షెడ్యూల్ లోని 8వ అంశం కింద కొత్తగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రధాని మోదీ జనవరి 8న శంకుస్థాపన చేశారు.
భవనాల నిర్మాణానికి టెండర్లు కూడా పిలవబడ్డాయి. షెడ్యూల్‌లోని 10వ అంశం కింద వివిధ రకాల ఆధునిక రైల్వే స్టాక్‌లను తయారు చేసి నిర్వహించగల సామర్థ్యంగల రైలు తయారీ యూనిట్‌ను తెలంగాణలోని కాజీపేటలో అభివృద్ధి చేయాలని భారతీయ రైల్వే ప్లాన్ చేసిం ది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ అనుమతి మం జూరై రైల్ వికాస్ నిగమన్ లిమిటెడ్ కి అప్పగించబడింది. ఇక షెడ్యూల్ లోని 11వ అంశం కింద ఏపీ కొత్త రాజధాని అమరావతికి ప్రత్యక్ష రైలు కనెక్టివిటీ-ని అందించాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా ఎర్రుపాలెం-నంబూరు వయా అమరావతి అనే 56.53 కిలోమీటర్ల కొత్త లైన్ మంజూరు చేయబడింది.

## స్పీకర్‌కు సుప్రీం సూచనలు మాత్రమే చేసింది

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. గతంలో వారు చేసిన ఫిరాయింపుల గురించి మాట్లాడాలన్నారు. బిఆర్ఎస్ నాయకులు ముందు సుప్రీంకోర్టు తీర్పును చదవాలి. అధికారంలో ఉన్నప్పుడు పార్టీలను తమ పార్టీలో విలీనం చేసుకున్న చరిత్ర కేసీఆర్‌ది. అధికారంలో ఉన్న పదేళ్లు వారు రాజ్యాంగాన్ని తుంగలో తొక్కింది వారే. సీఎల్పీ నేతగా ఒక దళిత నేత ఉంటే సహించలేక కేసీఆర్ కాంగ్రెస్ శాసనసభాపక్షాన్ని విలీనం చేసుకున్నారు. కమ్యూనిస్టు పార్టీల అంతం చూడాలని కేసీఆర్ ప్రయత్నించారు. మేం ఆ పార్టీతో పొత్తు పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని బతికించాం అన్నారు. గతంలో అక్రమాలకు పాల్పడి సమర్థించుకోవడం బిఆర్ఎస్ నేతలకే దక్కిందన్నారు. ప్రతిపక్ష హోదా ఉన్నా అసెంబ్లీకి రాని కేసీఆర్‌పై మేం కోర్టుకు వెళ్లాలా? కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడంపై స్పీకర్ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాంఅని అద్దంకి దయాకర్ అన్నారు. ఇలాంటి వారు చట్టాల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.

## సరోగసి పేరుతో మోసాలు 'సృష్టి'

మొదటిపేజీ తరువాయి..

నమ్మించి పలువురు దంపతులను మోసం చేశారని.. ఈ విషయాన్ని డాక్టర్ నమ్రత అంగీకరించారని పేర్కొన్నారు. రాజస్థాన్ దంపతులనూ సరోగసీ విషయంలోనూ నమ్రత మోసం చేశారు. వాళ్లు డీఎన్ఏ పరీక్షల నివేదికలు కావాలని అడగడంతో.. విషయం బయట పడుతుందని తప్పించుకున్నారు. కొన్ని రోజుల సమయం ఇస్తే తప్పును సరిదిద్దుతామని వారికి చెప్పారు. వినకపోవడంతో తన కుమారుడితో రాజస్థాన్ దంపతుల్ని బెదిరించారు. సరోగసీ పేరుతో 'సృష్టి'సెంటర్ చాలా మోసాలు చేసింది. ఐవీఎఫ్ కోసం వచ్చే వారిని సరోగసీ వైపు మళ్లించి డబ్బులు దోచుకున్నారు. ఏపీలో కొంతమంది ఏఎన్ఎంల సహాయం కూడా తీసుకున్నారు. గాంధీ ఆస్పత్రి అనస్థీషియన్ డాక్టర్ సదానందం వీరికి పూర్తిస్థాయిలో సహకరించారని పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.

## దేశ ప్రయోజనాలపై రాజీపడం

మొదటిపేజీ తరువాయి..

సజావుగా లేదు. అమెరికాపై ప్రపంచంలోనే అత్యధిక టారిఫ్‌లు వసూలు చేస్తున్న దేశాల్లో భారత్ ఒకటి. అందుకే ఆ దేశంతో మేం భారీ స్థాయిలో వ్యాపారం చేయడం లేదు'అని రాసుకొచ్చారు. భారత్‌తో అమెరికాకు భారీ వర్తక లోటు- ఉందని గుర్తు చేశారు. రష్యా నుంచి భారీగా చమురు, ఆయుధాలు కొనుగోలు చేస్తున్నందుకే అదనంగా జరిమానా విధిస్తున్నట్టు- స్పష్టం చేశారు. 'ఉక్రెయిన్‌లో జనహననం ఆగాలని ప్రపంచమంతా ఆకాంక్షిస్తోంది. ఇలాంటి సమయంలో అందుకు పాల్పడుతున్న రష్యాతో భారత్ భారీ వాణిజ్య సంబంధాలు నెరుపుతోంది'అంటూ ఆక్షేపించారు.

# మీరు చెప్పే రాజ్యాంగాన్ని ఆచరిస్తారా?

**సుప్రీం తీర్పుపై రాహుల్‌కు హరీష్ రావు ప్రశ్న**



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. ఈ అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ అంశాన్ని హరీశ్‌రావు ప్రస్తావిస్తూ.. మీరు బోధించే వాటిని మీరు ఆచరించగలరా? అని రాహుల్ గాంధీని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. మీ తండ్రి దివంగత రాజీవ్ గాంధీ 52వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశపెట్టిన ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్పీకర్‌ను మీరు కోరుతారా..? అని ప్రశ్నించారు. లేదా రాజ్యాంగాన్ని చేతిలో మోసుకెళ్లడం కేవలం ఎన్నికల మోసమా..? అని రాహుల్ గాంధీని హరీశ్‌రావు నిలదీశారు.

# అభివృద్ధి కోసమే ఫిరాయించా: తెల్లం



**భద్రాచలం- నేటి ప్రభాత సూర్య :** భారత రాష్ట్ర సమితినుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత వేటుపై సుప్రీంకోర్టు తీర్పును శిరసా వహిస్తానని భద్రాచలం శాసనసభ్యుడు తెల్లం వెంకట రావు అన్నారు. కోర్టు తీర్పులపై తమకు గౌరవం ఉందన్నారు. ప్రజాప్రతినిధిగా భద్రాచలం అభివృద్ధి కోసమే అధికారంలో ఉన్న కాంగ్రెస్‌లోకి వెళ్లానని స్పష్టంచేశారు. నియోజకవర్గంలో తనకు ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుందన్న ఆయన.. ఒకవేళ ఉపఎన్నికలు వచ్చినా మళ్లీ గెలుస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే ప్రజల సంక్షేమం, ఈ ప్రాంత అభివృద్ధి తనకు ముఖ్యమని అన్నారు. వెనకబడ్డ భద్రాచలం విషయంలో తాను నిరంతరం కృషి చేస్తున్నానని అన్నారు.

# సిగాచి ప్రమాదంపై హైకోర్టులో పిల్

మొదటిపేజీ తరువాయి..

చర్యలు తీసుకోలేదని పిటిషనర్ పేర్కొన్నారు. పేలుడు ఘటనలో ఇంకా 8 మంది ఆచూకీ దొరకలేదని హైకోర్టుకు తెలియజేశారు. బాధితులకు ప్రకటించిన పరిహారం ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని, సిగాచి పరిశ్రమ యజమానిని ఇప్పటివరకు అరెస్టు చేయలేదని.. ప్రమాదంపై ఏర్పాటు- చేసిన కమిటీ- నివేదిక బయటపెట్టాలని పిటిషనర్ కోరారు. ఇదిలా ఉండగా.. ఫ్యాక్టరీలలో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. ఇకపై అన్ని జిల్లాల్లో కెమికల్, ఫార్మా, హై-రిస్క్ పరిశ్రమలన్నింటికి చెక్ లిస్ట్‌ను ప్రకటిస్తామన్నారు. నిబంధనలను ఉల్లంఘించే కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిగాచి ఫ్యాక్టరీ ఘటనలో ఫ్యాక్టరీల ఇన్‌స్పెక్టర్ ఇచ్చిన సాధారణ సూచనలను పాటించి ఉంటే, కంపెనీకి రూ. 20 నుంచి రూ. 25 లక్షలకు మించి ఖర్చు అయ్యేది కాదన్నారు. ఇప్పుడు ప్రమాదం జరగడం వల్ల రూ. 50 కోట్ల పరిహారం చెల్లించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.

# ఎన్డీఏకు పన్నీర్ సెల్వం గుడ్‌బై

మొదటిపేజీ తరువాయి..

ప్రకటిస్తున్న సమయంలో సెల్వం కూడా అక్కడే ఉన్నారు. మార్నింగ్ వాక్ సమయంలో ముఖ్యమంత్రి స్టాలిన్‌ను పన్నీర్ సెల్వం కలిశారు. పలు విషయాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఎన్డీయే నుంచి వైదొలగుతున్నట్లు- ప్రకటించడం గమనార్హం. ఎన్డీయే కూటమితో పూర్తిగా సంబంధాలు తెంచుకున్నట్లు- ఆ ప్రకటనలో తెలిపారు. 2026 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పన్నీర్ సెల్వం రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించనున్నట్లు- పేర్కొన్నారు. పొత్తుల గురించి ఇప్పుడు ప్రస్తావించాల్సిన సమయం కాదని, ఎన్నికల ముంగిట ఆ అంశం గురించి మాట్లాడతామని అన్నారు. మరోవైపు ఇటీవల సినీనటు-డు విజయ్ ప్రారంభించిన తమిళ వెట్రి కళగ (టీవీకే)తో ఓపీఎస్ చేతులు కలిపే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది. పన్నీర్ సెల్వాన్ని విలేకరులు పొత్తుల అంశం గురించి ప్రస్తావించగా.. కాలమే చెబుతుంది అంటూ.. సమాధానం దాటవేశారు. పన్నీర్ సెల్వం ఒకానొక సమయంలో ఏఐఏడీఎంకేలో కీలకంగా వ్యవహరించారు. ఎన్డీయే కూటమిలోనూ ముఖ్యపాత్ర పోషించారు. అయితే, పార్టీలో ఏర్పడిన అంతర్గత కలహాలతో బహిష్కరణకు గురైన ఆయన.. సొంతంగా తన వర్గాన్ని విస్తరించుకున్నారు. తాజాగా ఎన్డీయే నుంచి కూడా బయటకు రావడం.. 2026 అసెంబ్లీ ఎన్నికల ముంగిట తమిళ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.

# సుప్రీం తీర్పు సిఎం రేవంత్‌కు చెంపపెట్టు

**మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వివేకానంద**

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు- పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ నేతలు స్పందించారు. ఈ అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సీఎం రేవంత్ రెడ్డికి చెంపపెట్టు లాంటిదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. ఎమ్మెల్యే వివేకానంద తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. పార్టీ ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ స్పీకర్ దగ్గర ఏడాదిన్నరగా పెండింగ్‌లో ఉంది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించడం చరిత్రాత్మకం అని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ఈ తీర్పు చెంపపెట్టు-లాంటింది. ఉపఎన్నికలు ఎలా వస్తాయి అధ్యక్షా అని అసెంబ్లీలో రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టును తప్పుపట్టేలా వ్యాఖ్యానించారు. ఇపుడు ఉపఎన్నికలు ఎలా వస్తాయో సుప్రీం కోర్టు చెప్పింది అని వివేకానంద తెలిపారు. సీఎం అధికార మదంతో రాచరికాన్ని తలపించేలా మాట్లాడిన వ్యాఖ్యలకు విరుద్ధంగా సుప్రీం తీర్పు ఇచ్చింది. సుప్రీం తీర్పు మీద ఏ మాత్రం నమ్మకమున్నా పది మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి. పార్టీ మారగానే ఎమ్మెల్యేలు, ఎంపీలు సభ్యత్వాన్ని కోల్పోయేలా చట్టం తెస్తామని ఏఐసీసీ మేనిఫెస్టోలో చెప్పారు. పాంచ్ న్యాయ్ సూత్రాల్లో అది ఒకటని రాహుల్ చెప్పారు. ఏ మాత్రం తాను మేనిఫెస్టోలో పెట్టిన దానిపై గౌరవమున్నా రాహుల్ ఎమ్మెల్యేల అనర్హత వేటు-కోసం చొరవ చూపాలి అని వివేకానంద పేర్కొన్నారు. ఢిల్లీలో రాహుల్ గాంధీది ఓ మాట.. గల్లీలో రేవంత్ రెడ్డిది ఇంకో మాట. ద్వంద్వ ప్రమాణాలకు కాంగ్రెస్ చిరునామాగా మారింది. రేవంత్ ఫిరాయింపులను ప్రోత్సహించడానికి వ్యతిరేకంగా సుప్రీం తీర్పు వచ్చింది. సుప్రీంకోర్టు తీర్పును బీఆర్ఎస్ ఆహ్వానిస్తుంది. ఇక మూడు నెలలు ఆగకుండా స్పీకర్ వెంటనే తన నిర్ణయం ప్రకటించాలి. సుప్రీంకోర్టు తాజా తీర్పు మా పార్టీ తొలి విజయం.. ఈ విజయ పరంపర కొనసాగుతుంది. కాంగ్రెస్ పార్టీ ఇకనైనా బుద్ధి తెచ్చుకుని వ్యవహరించాలి అని ఎమ్మెల్యే వివేకానంద మండిపడ్డారు.

# సుప్రీం తీర్పుపై నిపుణులతో చర్చించి నిర్ణయం

**స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టీకరణ**

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** ఫిరాయింపుల ఎమ్మెల్యేల వ్యవహారంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. తనకు మూడు నెలల గడువు విధించడంపై న్యాయ నిపుణులతో చర్చించాకే తదుపరి నిర్ణయానికి వెళ్తామని అన్నారు. ఈ క్రమంలో ధన్‌ఖడ్ వ్యాఖ్యల ప్రస్తావన తెచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు పై న్యాయ నిపుణులతో చర్చిస్తా. మాజీ ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఏం మాట్లాడారో అందరూ చూశారు. వాటిని కూడా మేము పరిశీలిస్తున్నాం. గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చాం. సుప్రీంకోర్టు తీర్పును పరిశీలించాకే అన్ని వివరాలు త్వరలో చెప్తా అని అన్నారు. ఇదిలా ఉంటే.. పార్టీ మారిన పది మందిపై



తొలుత తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఆ సమయంలో.. విచారణ షెడ్యూల్ కోసం సింగిల్ బెంచ్ జడ్జి తెలంగాణ స్పీకర్‌కు నాలుగు వారాల గడువు విధించారు. అయితే డివిజనల్ బెంజ్ దానిని కొట్టేసింది. ఇక ఇవాల్టి తీర్పులో ఫిరాయింపులపై చర్యల విషయంలో స్పీకర్‌కు సుప్రీం కోర్టు మూడు నెలల కాలపరిమితి విధించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రపతి, గవర్నర్‌లకు గడువు విధిస్తూ సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పు వెల్లడించింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉప రాష్ట్రపతి హోదాలో ఓ కార్యక్రమానికి హాజరైన ధన్‌ఖడ్.. సుప్రీం కోర్టుపై తీవ్ర వ్యాఖ్యలే చేశారు. పార్లమెంటే సుప్రీం అని. ఎన్ని-కై-న ప్రజాప్రతినిధులే రాజ్యాంగ ప్రకారం అల్టిమేట్ మాస్టర్స్ అని అన్నారాయన. 'సుప్రీం కోర్టు రాష్ట్రపతికి గడువు విధించడం తగదు. ఇప్పుడు జడ్జిలు శాసనాలు చేస్తారు, కార్యనిర్వాహక విధులు నిర్వర్తిస్తారు, సూపర్ పార్లమెంటులా వ్యవహరిస్తారు' అని విమర్శించారు. న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్య శక్తులపై అణుక్షిపణి ప్రయోగించకూడదు అని తీవ్ర వ్యాఖ్య చేశారాయన. అయితే.. పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలన్న పిటిషన్ విచారణ సమయంలో సుప్రీం కోర్టు పరోక్షంగా ధన్‌ఖడ్ వ్యాఖ్యలపై స్పందించింది. ఇప్పుడు మేమే కార్యనిర్వాహక వ్యవస్థలో జోక్యం చేస్తున్నామన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నాం. అలాంటి పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన విధించాలని రాష్ట్రపతికి ఆదేశాలు ఇవ్వాలా? అంటూ ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది.

# ముగిసిన అమెరికా కాన్సూల్ జనరల్ పదవీకాలం

**జెన్నిఫర్ లార్సన్‌కు శ్రీధర్ బాబు ఆత్మీయ వీడ్కోలు**

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** హైదరాబాద్‌లోని అమెరికా కాన్సుల్ జనరల్‌గా తన పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న జెన్నిఫర్ లార్సన్‌కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే చేనేత చీరను ఆమెకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ - అమెరికా మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసేందుకు ఆమె విశేష కృషి చేశారని కొనియాడారు. విద్య, సాంస్కృతిక మార్పిడి, వాణిజ్య రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. ఆమె అందించిన సహకారం, దార్శనికతకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే



రోజుల్లోనూ తెలంగాణ -అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అయ్యేలా సహకారం అందించాలని కోరారు. ఆమె తదుపరి ప్రయాణంలోనూ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాక్షించారు.

# ధర్మస్థలి మిస్టరీ మరణాలపై దర్యాప్తు

- పారిశుధ్య కార్మికుడి చూపిన చోట తవ్వకాలు
- తాజాగా తవ్విన చోట కొన్ని అవశేషాల గుర్తింపు

**బెంగళూరు :** కర్ణాటకలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం 'ధర్మస్థల' లో అనుమానస్పద మరణాల మిస్టరీపై విచారణ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తులో కీలక ముందడుగు పడింది. శ్రీక్షేత్ర సమీపంలోని అటవీ ప్రాంతంలో కొన్ని శవాలను పూడ్చి పెట్టానని ఒకప్పటి పారిశుధ్య కార్మికుడు చూపించిన ప్రదేశాల్లో తవ్వకాలు చేపట్టింది. ఇందులో ఓ చోట గురువారం కొన్ని అవశేషాలను గుర్తించారు. ఇప్పటివరకు ఈ కేసులో బయటపడిన తొలి ఆధారం ఇదే కావడం గమనార్హం. పారిశుధ్య కార్మికుడి ఫిర్యాదు నేపథ్యంలో ఈ అనుమానాస్పద మరణాలపై రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. గత సోమవారం నుంచి సిట్ అధికారులు.. అతడిని వెంట తీసుకెళ్లి దర్యాప్తు చేపట్టారు. నేత్రావతి నది స్నానఘట్టానికి అవతలి వైపు ఉన్న ప్రాంతం నుంచి పరిశోధన ప్రారంభించారు. మృత దేహాలను పూడ్చిపెట్టినట్లుగా మొత్తం 13 చోట్లను అతడు గుర్తించగా.. ఆ ప్రాంతాల్లో తవ్వకాలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలోనే గురువారం ఆరో ప్రాంతంలో మానవ అవశేషాలు బయటపడ్డాయి. వాటిని ఫోరెన్సిక్ బృందం సేకరించి ల్యాబ్‌కు పంపించింది. ల్యాబ్‌లో పరీక్షించిన తర్వాతే వాటి గురించి వివరాలు తెలుస్తాయని సిట్ అధికారులు చెబుతున్నారు. దక్షిణ కన్నడ జిల్లాలో ధర్మస్థల ప్రముఖ శైవ క్షేత్రం.లో ఇటీవల మిస్టరీ మరణాలపై దేశవ్యాప్తంగా చర్చ సాగుతోంది. గతంలో అక్కడ పనిచేసి వెళ్లిపోయిన ఓ పారిశుధ్య కార్మికుడు.. ఇటీవల సంచలన ఆరోపణలు చేశాడు. 1998 నుంచి 2014 మధ్య



ఇక్కడ అనేక మంది మహిళలు, యువతులు హత్యకు గురయ్యారని.. వారి మృతదేహాలను తానే పూడ్చి పెట్టానని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అవన్నీ అనుమానాస్పద రీతిలో అదృశ్యమైన వారివని, లైంగిక దాడులకు గురై చనిపోయినట్లు అనుమానాలు వ్యక్తం చేయడం అందరినీ ఉలిక్కిపడేలా చేసింది. 2014 డిసెంబరులో తమ కుటుంబంలోని ఒక యువతిని కొందరు లైంగికంగా వేధిస్తుండడంతో తాము అజ్ఞాతం లోకి వెళ్లిపోయామని ఆ వ్యక్తి చెప్పినట్లు సమాచారం. మృతదేహాలను ఎవరు ఖననం చేయమన్నారు? వాటిని ఎవరి సహాయంతో తీసుకువెళ్లేవారు? తదితర ప్రశ్నలను సిట్ అధికారులు అడిగి అతడి నుంచి వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం దీనిపై దర్యాప్తు కొనసాగుతోంది.

# ట్రంప్ టారిఫ్ ఒత్తిళ్లకు తలొగ్గొద్దు

**కేంద్రానికి శశిథరూర్ సూచన**

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గదన్ని కాంగ్రెస్ సీనియర్ నేత,ఎంపి శశిథరూర్ అన్నారు. ఇఇ మన వాణిజ్యంపై తీవ్రప్రభావం చూపుతుందని అన్నారు. భారత దిగుమతులపై 25శాతం సుంకంతో పాటు అదనంగా జరిమానాలు విధిస్తున్నట్లు- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ స్పందించారు. వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్న తరుణంలో ఇలాంటి ప్రకటన సరికాదన్నారు. గురువారం పార్లమెంటు వెలుపల విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'భారత వాణిజ్యానికి అమెరికా అతి పెద్ద మార్కెట్. మన ఎగుమతులే 87-90 బిలియన్ డాలర్ల వరకు ఉంటాయి. రష్యా నుంచి దిగుమతులు చేస్తున్నందుకు సుంకాలు,జరిమానా విధిస్తున్నట్లు- ట్రంప్ పేర్కొన్నారు. వాణిజ్య చర్చల్లో బేరసారాల కోసం ఇది హెచ్చరిక కావొచ్చు. టారిఫ్‌ల నేపథ్యంలో ఎగుమతులు తగ్గితే అది మనకు నష్టం కలుగుతుంది. ఇది మన జీడీపీపై కూడా ప్రభావం చూపించొచ్చు. అమెరికా డిమాండ్లు పూర్తిగా అర్థం లేనివిగా ఉన్నాయి. వాటిని ప్రతిఘటించే హక్కు భారత్‌కు ఉంది. వారిని సంతోషపెట్టడానికి మన జీవనోపాధిని పణంగా పెట్టలేం. మన అవసరాలను కూడా అగ్రరాజ్యం అర్థం చేసుకోవాలి' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ టారిఫ్‌ల



విషయంలో మన దేశ విధానంపై నమ్మకం ఉందని థరూర్ పేర్కొన్నారు. తర్వాత ఎం జరుగుతుందనేది కొనసాగుతున్న చర్చలపై ఆధారపడి ఉంటు-ందన్నారు. అమెరికా ఒత్తిడికి లొంగి పోకుండా.. న్యూదిల్లీ జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తుందనే కారణం చూపుతూ.. భారత దిగుమతులపై ట్రంప్ 25శాతం సుంకాలతో పాటు- పెనాల్టీలు విధించారు. ఆగస్టు 1 నుంచి ఇది అమల్లోకి రానున్నట్లు- తెలిపారు. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో న్యూదిల్లీ ఒకటని ఈ సందర్భంగా మళ్లీ ఆరోపించారు. ఈ క్రమంలోనే రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తమకు సంబంధం లేదని ఆయన మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వారి ఆర్థికవ్యవస్థను మరింత పతనం చేసుకుంటు-న్నాయని వ్యాఖ్యానించారు.



# భారత ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యం

**కేంద్రంపై రాహుల్ విమర్శలు**

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** భారతదేశ ఆర్థిక వ్యవస్థ నిర్జీవ స్థితిలో ఉందని ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మినహా అందరికీ తెలుసునని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక వ్యవస్థను బిజెపి నాశనం చేసిందని ధ్వజమెత్తారు. భారత ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ విమర్శ గురించి పార్లమెంట్ ఎదుట గురువారం మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా స్పందించారు. అవును, ట్రంప్ చెప్పింది వాస్తవమేనని, ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ ఈవిషయం తెలుసునని అన్నారు. ట్రంప్ వాస్తవాన్ని వెల్లడించినందుకు సంతోషిస్తున్నానని అన్నారు. ఇందులో ఆశ్చర్యం లేదని, అదానీకి సహాయం అందించడం కోసం బిజెపి ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని అన్నారు. అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంటుందని, ఆవిషయాన్ని ట్రంప్ స్పష్టం చేస్తారని, ట్రంప్ చెప్పినట్లు ప్రధాని మోడీ చేస్తారని అన్నారు. భారతదేశ దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు- ప్రకటించిన తర్వాత, భారత్,రష్యాల ఆర్థిక వ్యవస్థలు నిర్జీవమైనవని అమెరికా అధ్యక్షులు ప్రకటించిన సంగతి తెలిసిందే.



# పార్లమెంటు ఆవరణలో బాలకృష్ణ సందడి

**న్యూఢిల్లీ :** పార్లమెంటు ఆవరణలో నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సందడి చేశారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పార్టీ ఎంపీలతో కలిసి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో భేటీ అయ్యారు. తన నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు వినతులు సమర్పించారు. అంతకుముందు బాలకృష్ణకు తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తాను రోజూ పార్లమెంటుకు వచ్చేందుకు ఉపయోగించే సైకిల్‌ను చూపించారు. దీంతో బాలయ్య అక్కడ సరదాగా కాసేపు సైకిల్ నడిపారు. అనంతరం టీడీపీ ఎంపీలతో కలిసి స్పీకర్ ఓం బిర్లాను మర్యాద పూర్వకంగా కలిశారు. స్పీకర్‌ను ఘనంగా సన్మానించి పలు రాజకీయ అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఆ తరువాత కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో భేటీ అయ్యారు. హిందూపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు వినతులను ఆయనకు సమర్పించారు. తెలుగు దేశం పార్టీ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తున్న పార్టీ అని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ పాటుపడుతోందని బాలకృష్ణ ఈ సందర్భంగా అన్నారు. ప్రస్తుతం డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వంలో బాలకృష్ణ అఖండ-2 మూవీలో నటిస్తున్నారు.

# సంపాదకీయం

## ప్రధాన సమస్యలపైనా చర్చలు ఏవీ?

పార్లమెంటులో ఎంపిలకు ప్రజల సమస్యలు పట్టడంలేదు. ఆపరేషన్ సిందూర్‌పై ఎట్టకేలకు చర్చ సాగింది. దీనిపైనా ఈకలు పీకాలని చూశారు. దేశ సార్వభౌమత్వానికి, దేశ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయాల్లో కూడా విపక్షాలు ఐక్యత ప్రదర్శించలేక పోయారు. అన్నింటికి మించి సిందూర్ పేరు పెట్టడంపై జయాబచ్చన్ అభ్యంతరం తెలపడం ఆమె అజ్ఞానానికి నిదర్శనంగా చూడాలి. పేరు ఏది పెట్టాలి. ఉగ్రవాదులను ఎప్పుడు చంపాలి. ఉగ్రవాదులు పాక్‌కు చెందిన వారేనా.. కాశ్మీర్‌లోకి వారెలా వచ్చారు. ఎందుకు యుద్ధం ఆపారు.. వంటి సమస్యలు తప్ప ఉగ్రమూకలను ఉసిగొల్పిన పాక్‌ను పీచమణిచామా లేదా అన్నది ఎవ్వరూ మాట్లాడలేదు. ఏం మాట్లాడితే రాజకీయంగా లబ్ధి కలుగుతుందో అదే మాట్లాడాలని విపక్ష సభ్యులు నిర్ణయించారు. వారు కాలం గడిపితే చాలని అధికార బిజెపి పక్షం కూడా ఆశిస్తోంది. అసలు సమస్యలు ప్రస్తావించడం బిజెపికి కూడా ఇష్టం లేదు.

బీహార్ ఓట్ల సవరణ కూడా ఇలాంటిదే. దీనిపై రచ్చ చేయడం ద్వారా లబ్ధిపొందాలన్న లక్ష్యం తప్ప ప్రజలపై వీరికి ప్రేమ లేదు. ప్రజలు ఏమైతే మాకేంటన్న ధోరణితో మన ఎంపిలు పార్లమెంటును ఉపయోగించుకుంటున్నారు. ధర్మస్థలిలో ఆక్రందనలు వినిపించడం లేదు. అక్కడ అధికారంలో కాంగ్రెస్ న్యాయబద్ధమైన తక్షణ విచారణకు పూనుకోలేదు. కేవలం సిట్ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంది. దీనిని అత్యవసర కేసుగా గుర్తించి, అక్కడ నిజంగానే అమ్మాయిల మానప్రాణాలు పోయాయా అని తర్కించడం లేదు. మహిళా ఎంపిలకు కూడా ధర్మస్థలి గురించి చర్చించాలన్న ఆలోచన రాకపోవడం దుర్మార్గం. సిందూర్ పేరెందుకు పెట్టారన్న జయాబచ్చన్ కనీసం ధర్మస్థలి ఘోరాలపై దృష్టి పెట్టివుంటే ఆమెను అభినందించేవారు.

ఇకపోతే పార్లమెంటులో ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క సమస్య చర్చకు రావడం లేదు. ప్రజలు ఉద్యోగాలు లేక, ఉపాధి లేక నానా అవస్థలు పడుతున్నారు. దీనిని ఎలా అధిగమిద్దామనే విషయంలో చర్చ లేదు. ఒక్కొక్క ఎంపి లక్షల్లో జీత భత్యాలు తీసుకుంటున్నారు. వారికి ప్రజల ఈతిబాధలు పట్టడం లేదు. ఎందుకంటే.. ఇటీవలి కాలంలో సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పలు ప్రముఖ కంపెనీలు రాత్రికిరాత్రే ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. వీరంతా రోడ్డున పడుతున్నారు. కేవలం ఖర్చులు తగ్గించుకునే క్రమంలో ఇలా చేస్తున్నారు. వీరి ఉద్యోగాలు పోవడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఉద్యోగభద్రత లేకుండా చేస్తున్న కంపెనీలపై చర్యలు లేవు. కోటి ఆశలతో ఐటి రంగాన్ని ఎంచుకున్న యువతరంలో కలవరాన్ని సృష్టిస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అంటే భవిష్యత్తుకు ఎటువంటి ఢోకా లేదన్న ఒకప్పటి పరిస్థితి ఇప్పుడు మారిపోతోంది. ఏ రోజు ఉద్యోగం ఉంటుందో, ఏ రోజు ఊడుతుందో తెలియని దుస్థితి నెలకొంది.

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్),ఇన్ఫోసిస్ లాంటి సంస్థలు ఎడాపెడా ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. టిసిఎస్ తన ఉద్యోగుల్లో రెండు శాతం మందిని తొలగిస్తున్నట్లు కొద్దిరోజుల క్రితం ప్రకటన చేసింది. టిసిఎస్ ఒక్కటే 12 వేల మందిని ఇంటికి పంపనుందని సమాచారం. పిడుగుపాటు లాంటి ఈ ప్రకటనతో టిసిఎస్ ఉద్యోగుల్లో కలకలం రేగింది. ఒక్క టిసిఎస్సే కాదు, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్, విప్రోల వంటి సంస్థలదీ ఇదే బాట. ఉద్యోగులను తొలగించడంలో ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నాయి. ఇలా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో మిడ్‌లెవల్, సీనియర్ మేనేజర్లే అత్యధికులు. మన దేశంలో కొంతకాలంగా టెక్‌రంగం ఒత్తిడిలో కొనసాగుతోంది. సంస్థలు నష్టాల్లో లేనప్పటికీ, గతంతో పోలిస్తే లాభాలు ఆశించినట్లు లేవని చెబుతున్నారు. ఫలితంగా ఐటి సేవల్లో మందగమనం చోటుచేసుకుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. గ్లోబల్ క్లయింట్లకు తక్కువ ఖర్చుతో సేవలందించడమన్నది భారత టెకీ రంగం ప్రధాన వ్యూహంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి.

ముఖ్యంగా 40 అంతకన్నా ఎక్కువ వయసున్న వారు ఉద్యోగాలను కోల్పోతే తిరిగి సంపాదించుకోవడం చాలా కష్టంగా మారుతోంది. చేస్తున్న ఉద్యోగాలపై ఉన్న నమ్మకంతో చేసిన అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్న దుస్థితి అక్కడక్కడా కనపడుతోంది. ఈ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని సంస్థలు ఉద్యోగులపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచుతున్నాయి. అనధికారికంగా పనిగంటలు పెంచడం, పని ఇవ్వకుండా బెంచ్‌పై ఉంచి బెదిరింపులకు పాల్పడటం వంటి సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో తీవ్ర అభద్రతా భావం సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో చోటుచేసుకుంటోంది. మరోవైపు ఈ రంగంలో తగ్గుతున్న ఉద్యోగాల ప్రభావం హైదరాబాద్, బెంగళూరు వంటి చోట్ల అనుబంధ రంగాలపై కూడా పడుతున్నట్లు పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! కంపెనీల లాభనష్టాల లెక్కలు ఎలా ఉన్నప్పటికీ కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. విధి నిర్వహణకు అవసరమైన నైపుణ్యాల పెంపు బాధ్యతను సంస్థలే స్వీకరించాలి. ఆ సాకుతో ఉద్యోగాలను తొలగించడం మానుకోవాలి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా తమ బతుకులలో పెరుగుతున్న సంక్షోభంపై ఉద్యమించాల్సి ఉంది. దేశీయ సంస్థలే కాదు, గ్లోబల్ టెక్ కంపెనీగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మైక్రోసాఫ్ట్ కూడా భారీ సంఖ్యలో ఉద్యోగులపై వేటు వేస్తోంది. ఈ ఏడాదిలోనే ఆ సంస్థ 15వేల మంది ఉద్యోగులను ఇళ్లకు పంపింది. మే నెలలో 6వేల మందిని, జులైలో 9వేల మందిని ఆ సంస్థ తొలగించినట్లు అందుబాటులో ఉన్న గణాంకాలు చెబుతున్నాయి. మైక్రోసాఫ్ట్ మొత్తం ఉద్యోగుల్లో ఇది నాలుగు శాతం! క్లౌడ్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ ఉద్యోగులను ఆ సంస్థ తొలగిస్తోంది. వాల్‌స్ట్రీట్ జర్నల్ అధ్యయనం ప్రకారం ఈ ఏడాది జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 61వేల మందికిపైగా టెక్ రంగంలో ఉద్యోగాలు కోల్పోయారు.

మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ తదితర అంతర్జాతీయ సంస్థల ఉద్యోగులు ఈ జాబితాలో ఉన్నారు. 2019 తరువాత నుండి ఎంట్రీ లెవల్ ఉద్యోగుల నియామకం దాదాపు సగానికి పైగా తగ్గిపోయింది. రానున్న రోజుల్లోనూ ఈ పరిణామం కొనసాగనుంది. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ప్రభావం రోజురోజుకి పెరుగుతుండటంతో సాధారణ కోడింగ్, టెస్టింగ్ వంటి ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయి. 'ఎఐ ఫస్ట్' సంస్కరణల్లో భాగంగా ఈ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయంటూ సత్య నాదెళ్ల చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గమనార్హం. భారీ లాభాలు వస్తున్నప్పటికి ఉద్యోగులపై వేటు వేయడాన్ని మైక్రోసాఫ్ట్ కొనసాగిస్తోంది. దీనికి ఎప్పటికప్పుడు ఏదో ఒక కారణాలను చెబుతూ తప్పించుకుంటున్నాయి. వీటిపై ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఈ సమస్యలపై పార్లమెంటులో ప్రస్తావించాల్సి ఉంది. ప్రభుత్వం కూడా సమాధానం ఇవ్వాల్సి ఉంది.

# పాక్ చేతిలో ట్రంప్‌కార్డ్డు!

- పాక్‌ను చేరదీస్తున్న ట్రంప్
- పాక్‌తో కలసి చమురు నిల్వల అభివృద్ధి
- పాక్ ఎప్పటికైనా భారత్‌కు చమురు విక్రయించగలదని వ్యాఖ్య



**వాషింగ్టన్ :** భారత్‌పై కత్తికట్టిన ట్రంప్ పాక్‌ను దువ్వే ప్రయత్నంలో ఉన్నారు. పాకిస్తాన్‌తో కలిసి చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి పనిచేస్తామని ప్రకటించారు. అంతేకా కుండా పాకిస్తాన్ ఏదో ఒక రోజు భారత దేశానికి చమురు అమ్మవచ్చుని పేర్కొన్నారు. పాకిస్తాన్ తో మేము ఇప్పుడే ఒక ఒప్పందాన్ని చేసుకున్నాం. దీని ద్వారా పాకిస్తాన్, యునైటెడ్ స్టేట్స్ వారి భారీ చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి కలిసి పని చేస్తాయి. ఈ భాగస్వామ్యానికి నాయకత్వం వహించే చమురు కంపెనీని మేము ఎంచుకునే పక్రియలో ఉన్నాము. బహుశా వారు ఏదో ఒక రోజు భారతదేశానికి చమురు అమ్మే అవకాశం ఉందని ట్రంప్ ట్రూత్ సోషల్‌లో ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. భారతదేశంపై 25శాతం సుంకం, భారత్, రష్యన్ సైనిక పరికరాలు, ఇంధన కొనుగోలుపై అదనపు జరిమానా ప్రకటించిన కొన్ని గంటల తర్వాత ట్రంప్ ఈ పోస్ట్ చేశారు. వాణిజ్య ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈసందర్భంగా భవిష్యత్తులో భారత్‌కు పాక్ చమురు విక్రయించవచ్చుని వ్యాఖ్యానించారు. భారత దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన కొన్ని గంటల్లోనే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా, పాక్‌ల మధ్య ఒక వాణిజ్య ఒప్పందం కుదిరిందని తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా ఇరుదేశాలు చమురు నిల్వలను పెంచుకోవడంలో కలిసి పనిచేస్తాయన్నారు.అందుకోసం ఒక మంచి చమురు కంపెనీని ఎంచుకునే పక్రియలో ఉన్నామన్నారు. దీని కారణంగా భవిష్య త్తులో భారత్‌కు పాక్ చమురు విక్రయించొచ్చు అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఇది చర్చనీయాంశంగా మారింది. ఇక, వాణిజ్య ఒప్పందాలకు సంబంధించి అనేక దేశాల నాయకులతో మాట్లాడానని ట్రంప్ పేర్కొన్నారు. వారంతా యూఎస్‌ను సంతోషపెట్టాలని చూస్తున్నారన్నారు. అదేవిధంగా మరికొన్ని దేశాలు సుంకాల తగ్గింపు కోసం ప్రతిపాదనలు చేస్తున్నాయని తెలిపారు. ఇవన్నీ వాణిజ్య లోటును తగ్గించడంలో సహాయపడతాయన్నారు. ఈ ఒప్పందంపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పందిస్తూ.. ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఒప్పందం భవిష్యత్తులో తమ భాగస్వామ్యం కొనసాగేందుకు ఉపయోగ పడుతుందన్నారు.టారిఫ్‌లు ప్రకటించిన అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. సుంకాలపై భారత్‌తో ఇంకా చర్చలు జరుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా మరో సారి బ్రిక్స్‌ను ప్రస్తావించారు. యూఎస్‌కు వ్యతిరేకంగా, డాలర్‌ను అణగదొక్కాలని బ్రిక్స్ దేశాలు చూస్తున్నాయని ఆరోపించారు. భారత్ కూడా ఆ కూటమిలో భాగమేనన్నారు. కానీ, అది జరగనివ్వనని స్పష్టం చేశారు. భారత ప్రధాని మోదీ తనకు మంచి స్నేహితుడని ఉద్ఘాటించారు. అయితే, వారు పెద్దఎత్తున సుంకాలు విధిస్తున్నారని ప్రస్తుతం వాటిని తగ్గించేందుకు ఆ దేశం సిద్ధమైందని పేర్కొన్నారు. మరోవైపు ట్రంప్ ప్రకటించిన సుంకాల ప్రభావంపై అధ్యయనం చేస్తున్నట్లు భారత్ తెలిపింది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

# గోల్డ్‌షాప్ గోవిందా..!



- చైనాలో భారీ వర్షాలకు కొట్టుకుపోయిన బంగారం షాపు
- నగల కోసం ప్రజలు వెతుకులాట

**బీజింగ్ :** చైనాలో షాంగ్జీ ప్రావిన్స్‌లోని వుచి కౌంటీలో జులై 25న వరదలకు ఆ ప్రాంతమంతా జలమయమైంది. కాగా ఉన్న లావో ఫెంగ్జియాంగ్ ఆభరణాల దుకాణాన్ని ఎప్పటిలాగే సిబ్బంది తెరిచారు. దీంతో వరద నీరు దుకాణంలోకి చొచ్చుకొచ్చింది. వరద ఉధృతి పెరగడంతో కళ్లముందే దుకాణంలోని నగలు, సేఫ్‌బాక్స్ కొట్టుకుపోయాయి. దాదాపు 20 కిలోల బంగారం, నగదు గల్లంతైనట్లు తెలిపారు. వీటి విలువ 10 మిలియన్ యువాన్లు అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.12కోట్ల పైనే ఉంటుందట. బంగారం కొట్టుకుపోయిన విషయం తెలియగానే స్థానికులు పెద్దఎత్తున వీధుల్లోకి చేరి బంగారం కోసం వెతకడం ప్రారంభించారు. రోజులు గడుస్తున్నా వెతుకుతూనే ఉన్నారు. ఇందుకు సం బంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఇలా వెతుకుతున్న వారిని చూసి మరికొందరు కూడా రంగంలోకి దిగడం విశేషం.

# విజయ్ దేవరకొండ కేసు విచారణ

### తీర్పును వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** సినీ హీరో విజయ్ దేవరకొండ దాఖలు చేసిన ఫిటిషన్‌పై గురువారం తెలంగాణ హైకోర్టు విచారణ జరిపింది. విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్ పై తీర్పు వాయిదా వేసింది. గతంలో విజయ్ దేవరకొండ ఓ మూవీ ఈవెంట్‌లో గిరిజనులను కించపరిచేలా, వారి ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారంటూ గిరిజన సంఘాల నాయకులు రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని విజయ్ దేవరకొండ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు విజయ్ తరఫు న్యాయవాది కోర్టులో ఇవాళ తన వాదనలు వినిపించారు. విజయ్ వ్యాఖ్యలు చేసిన రెండు నెలలు తరువాత గిరిజన నాయకులు ఫిర్యాదు చేశారని, ఇందులో దురుద్దేశం ఉందని ఆయన కోర్టుకు తెలిపారు.



విజయ్ దేవరకొండ సామాజిక మాధ్యమాల్లో క్షమాపణ కూడా చెప్పారని హైకోర్టుకు వివరించారు. అయితే సోషల్ మీడియాలో చెప్పిన క్షమాపణలు పరిగణలోకి తీసుకోకూడదని ప్రతివాదుల తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఇరువురి వాదనలు ముగియడంతో హైకోర్ట్ తీర్పును వాయిదా వేసింది.

# యూపిఐ లావాదేవీలపై ఛార్జీలు

### ఎట్టకేలకు తప్పదంటూ ప్రకటించిన ఐసిఐసిఐ?


**న్యూఢిల్లీ :** యూపీఐ ఆధారిత లావాదేవీల వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న వేళ ఇటీవల కేంద్రం సుంకాలు విధించే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. కానీ ప్రభుత్వం దీనిని తోసిపుచ్చింది. సాధారణంగా యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులపై ప్రస్తుతం ఎలాంటి ఛార్జీలు లేవు. అయితే, అధిక విలువైన డిజిటల్ లావాదేవీలను నిర్వహించేందుకు ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలు కొంతకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ లావాదేవీలపైనా మర్చంట్ ఛార్జీలను ప్రవేశపెట్టనున్నట్లు ఇటీవల వార్తలు రాగా.. కేంద్రం వాటిని కొట్టివేసింది. అయితే, గత వారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు ఉండాలని అభిప్రాయపడ్డారు. ఇది ఎప్పటికీ ఉచితంగా ఉండకూడదు. దీనిపై ఛార్జీలు అవసరం. ఎవరో ఒకరు వాటిని భరించాలని అన్నారు. ఇప్పుడు చిన్నిచిన్న దుకాణాలు మొదలు మాల్స్ వరకు ప్రతిచోటా గూగుల్‌పే, పేటీఎం, ఫోన్‌పే లావాదేవీలే జరుగుతున్నాయి.



దీంతో ఆయా పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు వసూలు చేసేందుకు ప్రైవేటు బ్యాంకింగ్ దిగ్గజం ఐసీఐసీఐ సిద్ధమైంది. యూపీఐ లావాదేవీలను ప్రాసెస్ చేస్తున్న పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు విధించనుంది. ఆగస్టు 1వ తేదీ నుంచే ఈ ఫీజు లు వసూలు చేయనున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలు వడుతున్నాయి. దీనిపై ఈనెల ఆరంభంలోనే పేమెంట్ అగ్రిగేటర్లకు ఐసీఐసీఐ బ్యాంక్ సమాచారమిచ్చినట్లు తెలుస్తోంది.ఐసీఐసీఐలో ఎస్క్రో ఖాతాను నిర్వహించే అగ్రిగేటర్‌పై ప్రతి లావాదేవీకి 2బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.6 వరకు ఛార్జీలు విధించనుందట. ఇక, ఎస్క్రో ఖాతా లేనివారైతే.. ఈ ఛార్జీలు రెట్టింపు కానున్నాయి. అంటే ప్రతి లావాదేవీకి 4 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.10 వరకు ఫీజులు వసూలుచేయనున్నట్లు- సమాచారం. ఈ ఛార్జీలతో ఐసీఐసీఐ బ్యాంక్ ఉన్న మర్చెంట్స్‌పై ఎలాంటి అదనపు భారం పడదు. కేవలం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మర్చంట్స్ కోసం డిజిటల్ పేమెంట్లు నిర్వహించే పేమెంట్ అగ్రిగేటర్లపై మాత్రమే ఛార్జీలు ఉండనున్నట్లు ఐసీఐసీఐ తమ నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. యూపీఐ లావాదేవీల నిర్వహణకు సంబంధించి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెల్లించాల్సిన మొత్తాన్ని ఇప్పటివరకు ఐసీఐసీఐ బ్యాంకు భరిస్తోంది. ఈ క్రమంలోనే ఖర్చుల భారాన్ని తగ్గించుకునేందుకు బ్యాంకు ఈ ఛార్జీలు విధిస్తోన్నట్లు- సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

# పుస్తకం లాంటిదే మన జీవితం !

**తిరుమల :** కొత్త పుస్తకంలో అన్ని పుటలూ ఖాళీగానే ఉంటాయి. ప్రతి పుటా ఓ తెరిచిన పుస్తకమే. ఓ పుటలో పిచ్చి గీతలు గీసినా, లేక స్ఫూర్తినిచ్చే కథనాలు రాసినా అది ఆ పుస్తకంలో భాగం మాత్రమే. దాన్ని వదిలి మరో పుట తిప్పితే మరకలు లేని వర్తమానం స్వాగతం పలుకుతుంది. తెలిసో తెలియకో గత తప్పిదాల అనుభవం రెండో భాగాన్ని అర్థవంతంగా మలచుకోవడానికి ప్రేరణ కావాలి. దీన్ని జీవితానికి అన్వయిస్తే పుస్తకంలోని ప్రతి పుటా మన జీవితంలో ఓరోజు వంటిది. ప్రతి సూర్యోదయం మనకు ఆ రోజు సద్వినియోగమో దుర్వినియోగమో అయ్యేందుకు అవకాశం కల్పిస్తూనే ఉంటుంది. మునుపటి అనుభవంతో భవిష్యత్తుకు మార్గం చూపే వాక్యాలు వర్తమానంలోనే రాసుకోవాలి. ఇదంతా కూడా పాజిటివ్ దృక్పథం అలవర్చుకుంటేనే సాధ్యం అవుతుంది. నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మన శరీరంలోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి. లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. శరీరంలోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనం రోగ గ్రస్థులం అవుతాం. మరి మనలోకి చేరిన కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా అవుతాం. నెగెటివ్ ఎనర్జీతో నిత్యం మరణిస్తున్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి



వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారోగ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొందగలం.

## జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో వైద్యానికి ఆర్థిక సహాయం



**మంచిర్యాల జిల్లా: నేటి ప్రభాతా సూర్య. జులై 31:బెల్లంపల్లి:**
జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో, దాతల సహకారంతో బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన మేడి వినయ్ అనే యువకుడి కుటుంబ సభ్యులకు 24,000/%తీం% చెక్‌ని జనహిత సేవా సమితి ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన మేడి వినయ్, వయస్సు 21 సంవత్సరాల యువకునికి తేది 27.07.2025 ఆది వారం రాత్రి ఏడు గంటల సమయంలో బెల్లంపల్లి సాయి బాబా గుడి దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్, బైక్ ఢీకొని తీవ్ర గాయలై ప్రాణాపాయ స్థితిలో మంచిర్యాల లోని మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వారి తండ్రి మేడి శ్రీనివాస్ కూలి పని చేస్తు వినయ్ వంట పని క్యాటరింగ్ చేస్తు జీవనం సాగిస్తున్నడని, ఆ కుటుంబానికి వైద్య ఖర్చులు ఆర్థిక భారం కావడంతో జనహిత సేవా సమితి ద్వారా దాతల నుండి విరాళాలు సేకరించి సమకూరిన మొత్తం 24,000/%తీం% విలువైన చెక్ ని వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని, ఈ కార్యక్రమానికి పెద్ద మనసుతో సహకారం అందించిన దాతలు ప్రతి ఒక్కరికి పేరు పేరున జనహిత సేవా సమితి తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, ఉపాధ్యక్షుడు కొట్టే రమేష్, గౌరవ సలహాదారులు పూదరి నగేష్ గౌడ్, సహాయ కార్యదర్శులు గుమ్ముల చందు, ఆడే సురేందర్ కార్యవర్గ సభ్యులు గాజుల కైలాష్, మోటపలుకుల అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## నమ్మకద్రోహం చేసిన బీజేపీ ప్రభుత్వం' : ఎంపీ గడ్డం వంశీకృష్ణ




**మంచిర్యాల జిల్లా, నేటి ప్రభాతా సూర్య, జులై 31:**
ఆపరేషన్ సింధూర్ వ్యవహారంలో భారత దేశ ప్రజలతో బీజేపీ ప్రభుత్వం నమ్మకద్రోహం చేసిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీవ్రంగా విమర్శించారు. బుధవారం నాడు ఢిల్లీలోని పార్లమెంట్ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ అంశంపై రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లు ప్రశ్నలు వేస్తే బీజేపీ నాయకులకు మింగుడు పడడం లేదని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి ఈ ప్రశ్నలతో కోపం వస్తోందని, తానేం చేసినా తప్పు చేయలేనట్టుగా బీజేపీ నాయకులు ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ప్రజలకు పూర్తి సమాచారం ఇవ్వకుండా, దాచిపెట్టి విధానాలు అమలు చేయడమే బీజేపీ పాలనాశైలీ అని అన్నారు. ప్రజాస్వామ్యంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని చెరిపివేసేలా వ్యవహరించడాన్ని గడ్డం వంశీకృష్ణ ఖండించారు.

## కొత్త రేషన్ కార్డుల పంపిణీ



**మందమర్రి, జూలై 31 (నేటి ప్రభాతా సూర్య):**
మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని అందుగులపేటలో బుధవారం కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఇన్చార్జ్ కడారి జీవన్ కుమార్ పాల్గొని లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గత టీఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిదేళ్ల పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డును కూడా జారీ చేయలేదు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా 6.61 లక్షల రేషన్ కార్డుల పంపిణీకి చర్యలు చేపట్టింది," అని తెలిపారు. లబ్ధిదారులు ఈ కార్యక్రమానికి హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు నిత్యావసర సరుకులు అందుబాటులోకి రావడంలో రేషన్ కార్డు ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## గొల్లవాగు ప్రాజెక్టు వద్ద మృతదేహం కలకలం

**మంచిర్యాల జిల్లా, జూలై 31 (నేటి ప్రభాతా సూర్య):**



భీమారం శివారులోని గొల్లవాగు ప్రాజెక్టు కట్ట వద్ద గుర్తుతెలియని మృతదేహం కనిపించడం కలకలం రేపింది. చెన్నూరు మండలం కృష్ణంపేటకు చెందిన భీమిని లక్ష్మణ్ (51)గా మృతుడిని పోలీసులు గుర్తించారు. అతను పది రోజుల క్రితం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చెన్నూర్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. గురువారం గొల్లవాగు కట్ట వద్ద పశువులు మేపుతున్న కాపర్లు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ శ్వేత తెలిపిన వివరాల ప్రకారం, సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ఘటనపై గ్రామంలో తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతోంది.

# టీజీ ఇంటర్ అడ్మిషన్స్.. విద్యార్థులు అలర్ట్..

### ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల గడువు చివరి అవకాశం






**నేటి ప్రభాతా సూర్య. జులై 31:**
తెలంగాణ ఇంటర్ అడ్మిషన్స్: తెలంగాణలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల గడువును మరొకసారి పొడిగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు (టీజీబీయి). 2025-26 విద్యా సంవత్సరానికి ఈ ప్రవేశాల గడువు ఆగస్టు 20, 2025 వరకు పెంచినట్లు బోర్డు తాజాగా ప్రకటించింది. ఇంటర్ బోర్డు ప్రకారం, ఇది చివరి సారిగా ఇవ్వబోయే గడువుగా పేర్కొంది. ప్రవేశాల గడువుకు ఇది తుది అవకాశమని, ఆ తర్వాత గడువును మళ్లీ పెంచే అవకాశం లేదని బోర్డు స్పష్టం చేసింది. కాబట్టి ప్రవేశం కావాల్సిన వారు తక్షణమే అప్లై తీసుకోవాలి.
అయితే, ఈ నిర్ణయం తీసుకోవడానికి ముఖ్యమైన కారణం.. అర్హత కలిగిన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కావడం నివారించడమే. కొన్ని ప్రాంతాల్లో విద్యార్థులు ఆలస్యంగా తమ ఎంపికలు ఖరారు చేస్తున్న నేపథ్యంలో వారికి అవకాశం కల్పించడమే లక్ష్యంగా బోర్డు ఈ గడువు పొడిగించింది. ఈ నిర్ణయాన్ని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, రెసిడెన్షియల్, మోడల్, ఇతర జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆగస్టు 20 లోగా ప్రవేశ ప్రక్రియను పూర్తిచేయాలని బోర్డు ఆదేశించింది. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు గుర్తింపు పొందిన జూనియర్ కళాశాలలలో మాత్రమే ప్రవేశం తీసుకోవాలని బోర్డు సూచించింది. గుర్తింపు లేని సంస్థలలో అడ్మిషన్ తీసుకుంటే భవిష్యత్తులో సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది. తెలంగాణ ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్లు అండ్ %ఖుఝ్ఖుస్ఈ వెబ్‌సైట్లలో గుర్తింపు పొందిన కళాశాలల జాబితా అందుబాటులో ఉంది. అభ్యర్థులు, తల్లిదండ్రులు దానిని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని పేర్కొంది.

## ఆర్కేపీ ఆసుపత్రి డివైసీఎంఓ ఘనసన్మానంతో పదవీ విరమణ





**మంచిర్యాల జిల్లా.నేటి ప్రభాతా సూర్య.జూలై 31:**
మందమర్రి డివిజన్ పరిధిలోని సింగరేణి కాలరీస్‌కు చెందిన రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో డివైసీఎంఓగా సేవలందించిన డాక్టర్ జక్కుల ప్రభాకర్ (వయస్సు: 61), అలాగే స్వీపర్‌గా పనిచేసిన ఎస్ఎన్ఎస్ గూడెపు పోలమ్మ (వయస్సు: 61) గురువారం అధికారికంగా పదవీవిరమణ పొందారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహించిన ప్రత్యేక సన్మాన సభలో వారిద్దరినీ సింగరేణి యాజమాన్యం ఘనంగా సత్కరించింది. డాక్టర్ ప్రభాకర్ 30 సంవత్సరాల 8 నెలల పాటు, గూడెపు పోలమ్మ 34 సంవత్సరాల 11 నెలల పాటు సంస్థలో సేవలందించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ మాట్లాడుతూ, డాక్టర్ ప్రభాకర్ తన సేవా కాలంలో పేషెంట్లకు మానవీయంగా, సహనంతో వైద్యం అందించారని ప్రశంసించారు. అలాగే గూడెపు పోలమ్మ తన విధుల్లో నిబద్ధతతో పనిచేసినట్లుగా పేర్కొన్నారు. డాక్టర్ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, పదవీవిరమణ పొందిన ఉద్యోగులు తమ జీవితం అనంతరం సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్, సంక్షేమాధికారి ఎండి మాదార్ సాహెబ్, మ్యాట్రన్ విజయలక్ష్మి, ఎఐటియుసి ఫిట్ సెక్రటరీ నాగేంద్రబట్టు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్కృతులైన ఉద్యోగుల కుటుంబసభ్యులతో పాటు, ఆసుపత్రి సిబ్బంది, డాక్టర్లు, నర్సులు, వార్డుబాయ్‌లు శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందించి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకుంటూ సంతోషంగా శుభాకాంక్షలు తెలిపారు.

## మందమర్రి విద్యార్థులకు ఘన విజయంపై సన్మానం

- రాష్ట్ర స్థాయి సౌత్ జోన్ అథ్లెటిక్ పోటీలకు "కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్" విద్యార్థుల ఎంపిక
- సీఐ శశిధర్ రెడ్డి. ఎస్సై రాజశేఖర్ చేతుల మీద సన్మానం



**మంచిర్యాల జిల్లానేటి ప్రభాతా సూర్య. జులై 31:**
మందమర్రి పట్టణంలోని "కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్" కు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలలో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ నెల 28న లక్సెట్‌పేట్ లోని మాత్మ గాంధీ జ్యోతిబా పూలే పాఠశాల మైదానంలో నిర్వహించిన సౌత్ జోన్ జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలలో సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొనగా, ఈ పోటీల్లో కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. అండర్-16 జావెలిన్ త్రో విభాగంలో దురిశెట్టి నిశాంత్, అండర్-14 విభాగంలో షహబాజ్‌లు ప్రథమ, ద్వితీయ స్థానం సాధించి తమ ప్రతిభతో మండలానికి, పాఠశాలకి మంచి పేరు తీసుకువచ్చారు.
ఈ సందర్భంగా మందమర్రి పట్టణ సీఐ శశిధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్‌ల చేతుల మీదుగా విజేతలైన విద్యార్థులకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "విద్యారంగంలో మాత్రమే కాక ఆటల్లో కూడా ముందుండాలి. ఆటల ద్వారా మంచి ఉద్యోగాలు, జీవితంలో గౌరవప్రదమైన స్థానం సాధించవచ్చు. హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో విజయం సాధించి మందమర్రి పట్టణానికి గొప్ప పేరు తీసుకురావాలి" అని ఆకాంక్షించారు. విజేతల శిక్షకుడు రాం వేణును ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల ఈ విజయంపై పాఠశాల కరస్పాండెంట్ రాం వేణు, ప్రధానోపాధ్యాయులు గుణవతి, సీనియర్ ఉపాధ్యాయులు మోకనపల్లి బద్రి, శ్రీజ, షరీనా, శివాని, సదానంద్, కృష్ణమోహన్, వెంకటస్వామి తదితరులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## బిఆర్ఎస్ పార్టీ నేతల బహిరంగ సమావేశం

### కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ధ్వజమెత్తిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య






**మంచిర్యాల జిల్లా. నేటి ప్రభాతా సూర్య.బెల్లంపల్లి, జూలై 31:**
బెల్లంపల్లి నియోజకవర్గం అంతటా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మళ్లీ కార్యచరణలోకి దిగుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. బుధవారం బెల్లంపల్లి పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి మాజీ ప్రజాప్రతి నిధులు, ముఖ్య నాయకులతో ప్రముఖ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే శ్రీ దుర్గం చిన్నయ్య అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిన్నయ్య మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది. ప్రజల విశ్వాసాన్ని దుర్వినియోగం చేస్తూ రాష్ట్రాన్ని మోసగించడం బాధాకరం," అని తీవ్రస్థాయిలో విమర్శించారు. అంతేగాక, "తెలంగాణ రాష్ట్రా నికి ఉజ్వల భవిష్యత్తును అందించేందుకు మాజీ ముఖ్య మంత్రి చంద్రశేఖరరావు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, ప్రజల అవసరాలను విస్మరిస్తోంది. కేసీఆర్ గారి పాలనలో అందించిన సంక్షేమాన్ని రేవంత్ ప్రభుత్వం నీరుగార్చింది," అని విమర్శించారు.
చిన్నయ్య మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతున్నదని, ప్రజల్లో మళ్లీ బిఆర్ఎస్ పార్టీపై విశ్వాసం పెరుగుతున్నదని తెలి పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతు తెలపాల్సిన అవసరం ఉందని, పార్టీ శ్రేణులు ప్రజల సమస్యలపై చురుకుగా స్పందించాలని, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. "ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటికీ, నిజాయితీగా పార్టీ కోసం కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉన్నాయి. త్వరలోనే తెలంగాణలో మళ్లీ మన బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడే రోజులు దరిచేరుతున్నాయి" అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. బహిరంగంగా పార్టీ పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా ఇది ఒక కీలకమైన అడుగుగా భావిస్తున్నారు.

## సింగరేణి సివిల్ విభాగంలో ఉద్యోగి పదవీవిరమణ



**మందమర్రి, జులై 31 (నేటి ప్రభాతా సూర్య):**
మందమర్రి సింగరేణి సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ఎంతోకాలంగా విధులు నిర్వర్తించిన కోరే కొమురయ్య సాంబ లక్ష్మి ఈ రోజు పదవీ విరమణ పొందారు. 35 సంవత్సరాలుగా అంకితభావంతో సేవలం దించిన ఆయనను విభాగ అధికారులు, యూనియన్ నాయకులు ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్సి సివిల్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ రాము, జయ ప్రకాష్, శ్రీధర్, దేవ కుమార్, ఆర్వి, సీనియర్ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కార్యాలయ సిబ్బంది, సహచర ఉద్యోగులు పదవీవిరమణ పొందిన కొమురయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. సేవా విరమణ అనంతరం కుటుంబంతో ఆనందంగా జీవించాలని అందరూ ఆకాంక్షించారు.

## శాంతిఖని గనిని సందర్శించిన డీఎంఎస్ నాగేశ్వరరావు



**మందమర్రి, జులై 31 (నేటి ప్రభాతా సూర్య):**
శాంతిఖని ఏరియా భూగర్భ గనిని బుధవారం డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (డి మ్ స్) నాగేశ్వరరావు సందర్శించారు. గనిలో దిగిన ఆయన, అక్కడి పని పరిస్థితులు, రక్షణ చర్యలను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీఎంఎస్ మాట్లాడుతూ, ప్రమాదరహిత సింగరేణి సాధన కోసం ప్రతి కార్మికుడు, అధికారిని పూర్తి స్థాయిలో పాటుపడాలని సూచించారు. బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. భద్రతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలనీ, సాధ్యమైనన్ని ఉత్తమ చర్యలు అమలులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో మైన్స్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శతాధిక వృద్ధురాలిగా 115 ఏళ్ల వయసులో వహిదాభి మృతి

**మంచిర్యాల జిల్లా, జూలై 31:**



చెన్నూర్ పట్టణంలో అరుదైన జీవనయానం ముగిసింది. పట్టణంలోని కాగజ్ పురాలో నివసిస్తున్న షేక్ వహిదాభి (115) బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. వయస్సు పరంగా ఆమె ఈ ప్రాంతంలో అరుదైన జీవితం గడిపిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. చెన్నూర్‌లో శతాధిక వయసు ప్రజలు జీవితాన్ని సాగిస్తూ, ఆరోగ్యకరమైన జీవన శైలికి నిదర్శనంగా నిలుస్తున్నారు. వహిదాభి కూడా యోగా, వ్యాయామం, సమతుల్యాహారం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను అనుసరిస్తూ జీవితం సాగించారు. వహిదాభి మృతి పట్ల గ్రామస్థులు మరియు కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వారి అంత్యక్రియలు గురువారం ఉదయం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.

## కుర్వగూడ గేటు వద్ద బైకు ప్రమాదం

**చిన్న ఉమ్మేతల గ్రామానికి చెందిన నర్సింహులుకు గాయాలు**



**షాబాద్: నేటి ప్రభాత సూర్య జూలై 31:**
కుర్వగూడ గేట్ సమీపంలో గురువారం మధ్యాహ్నం జరిగిన బైక్ ప్రమాదంలో కొందుర్గు మండలం చిన్న ఉమ్మేతల గ్రామానికి చెందిన నర్సింలు వయస్సు 55 సంవత్సరాలు గాయాల పాలైనాడు ఆయన ప్రయాణిస్తున్న బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన పడిపోవడంతో ఈ ఘటన చోటుచేసుకుంది ఆయనకు తలకు ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి, ఈ ప్రమాదంలో గేటు సమీపంలో నిల్చున్న వృద్ధ మహిళ కు ఈ బైక్ ఢీకొనడంతో కింద పడిపోయి గాయపడ్డది, ఆమెకు చేయి మనికట్టు విరిగినట్లు ప్రాథమికంగా గుర్తించారు,ప్రమాదం జరిగిన వెంటనే పక్కనే ఉన్న స్థానికులు స్పందించి108 అంబులెన్స్ సహాయంతో రోడ్డుపై రక్తంతో పడి ఉన్న నరసింహులు ప్రాథమిక చికిత్స చేయించారు, అనంతరం అతడిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.స్థానికుల స్పందన ప్రమాదానికి కారణం బైక్ వేగం , బైక్ స్కిడ్ అయి ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు.

## సొంత ఇంటి వాతావరణం కల్పించాలి: జాయింట్ కలెక్టర్ చంద్రయ్య




**మంచిర్యాల, జులై 31 (నేటి ప్రభాతా సూర్య):**
ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు సొంత ఇంటి వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ చంద్రయ్య సూచించారు. గురువారం మంచిర్యాల కలె క్టరేట్‌లో బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్ల వార్డెన్లు, వంట సిబ్బందికి నిర్వహించిన ఒకరోజు అవగాహన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విద్యార్థులు హాస్టళ్లలో ఉంటూ చదువుల్లో రాణించేలా వారికి అవ సరమైన సౌకర్యాలు కల్పించాలి. పౌష్టికాహారం, పరిశుభ్రతతో పాటు చదువుకోడానికి అనువైన శాంతియుత వాతావరణం ఉండేలా చూడాలి," అని చెప్పారు. విద్యార్థుల బాగోగులు ప్రభుత్వానికి ముఖ్యమని, వారిని భవిష్యత్తు పౌరు లుగా తీర్చిదిద్దే బాధ్యత అందరిమీద ఉందని ఆయన హితవు పలికారు.కార్యక్రమంలో సంబంధిత శాఖాధికా రులు, హాస్టళ్ల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో కార్మిక సేవా సమితి సేవలు అభినందనీయం: ఎస్సై రాజశేఖర్




**మందమర్రి, జులై 31 (నేటి ప్రభాతా సూర్య):**
మందమర్రి పట్టణంలోని ఆటో కార్మిక సేవా సమితి అందిస్తున్న సేవలు అభినందనీయమని పట్టణ ఎస్సై రాజశేఖర్ ప్రశంసించారు. పేదలకు, అవ సరమైనవారికి ఆపద్బాంధవులుగా నిలుస్తున్న ఈ సమితి ద్వారా మానవతా విలువలు వెలుగుతాయని ఆయన వ్యాఖ్యానించారు.తాజాగా, ఆటో కార్మికుడైన మేకల శ్రీనివాస్ కాలు విరిగిపోయి జీవనోపాధి కోల్పోయిన ఘటనపై స్పందించిన ఎస్సై రాజశేఖర్, గురువారం అతనికి 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎస్సై, సేవా సమితి చేపట్టిన సేవా కార్యక్రమాలను సంతోషంగా కీర్తించారు.ఇప్పటికే ఈ సమితి ద్వారా గర్భిణీలు, దివ్యాంగుల కోసం ఉచితంగా రెండు ఆటోలు నడిపిస్తున్నట్టు తెలిపారు. ఈ సహాయ కార్యక్రమాలు ఇతరులకు ప్రేరణగా నిలుస్తాయని ఎస్సై రాజశేఖర్ పేర్కొన్నారు.

## దేన్య తండాలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ



**చింతపల్లి -నేటి ప్రభాత సూర్య (జూలై 31)**
చింతపల్లి మండలం దేన్య తండా గ్రామంలో నూతనంగా జారీ చేసిన కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సెక్రెటరీ చంద్రశేఖర్ ,దేన్య తండా గ్రామ శాఖ అధ్యక్షుడు రామావత్ శ్రీనివాస్ నాయక్, మాల్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రామవత్ హనుమాన్ నాయక్, రామావత్ హరినాయక్, రమావత్ గోపి నాయక్, రామావత్ హేము నాయక్, రామావత్ మోత్య నాయక్, రమావత్ బద్దు నాయక్, రామావత్ భాషి నాయక్ , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# భూ సర్వేను అడ్డుకున్న ఫార్మా రైతులు

- ఆర్డిఓ అనంతరెడ్డిని అడ్డుకున్న ఫార్మా రైతులు
- హైకోర్టులో స్టేలో ఉన్న భూములు ఇవ్వం
- హద్దురాలను ఏర్పాటు చేయొద్దు





**యాచారం నేటి ప్రభాత సూర్య ( జులై 31):**
రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం లో మేడిపల్లిలో ఉద్రిక్తత నెలకొంది. గురువారం అనంతరం. ఇబ్రహీంపట్నం ఆర్డిఓ తో పాటు సిబ్బందిని సర్వేకు వచ్చే అధికారులను గ్రామస్తులు అడ్డుకున్నారు. మోసపూరితమైన హామీ కాంగ్రెస్ నాయకులు చేసిన వారిపై ఫార్మా రైతులు మండిపడ్డారు. తమ భూములను ఫార్మాసిటీకి ఇచ్చేది లేదని ఆర్డీవోకు చెప్పారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్మాసిటీ రద్దు ప్రకటన చేసిందని , కానీ రైతులను ఇబ్బందులకు గురిచేసి పోలీసులు, రెవిన్యూ అధికారులు సిబ్బంది ఫార్మా రైతులను భయాందోళన సృష్టిస్తున్నారని తెలిపారు. మేడిపల్లి తాడిపర్తి కురుమిద్ద ,నానక్ నగర్ లో ఇంకా ఎన్నిసార్లు సర్వే చేస్తారని అధికారులను నిలదీశారు. హైకోర్టులో స్టే ఉన్నప్పటికీ ప్రభుత్వ అధికారులు భూ సర్వే ను ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. కోర్టు ఆదేశాలు గౌరవించాలని రెవెన్యూ అధికారులకు ఫార్మా రైతులు తెలియజేశారు. ఆర్డీవో మాట్లాడుతూ.. ప్రభుత్వం నిబంధనల ప్రకారమే భూ సర్వే ను నిర్వహిస్తున్నామని ఫార్మా రైతులతో మాట్లాడారు. కోర్టు స్టే ఉన్న భూములను స్వాధీనం చేసుకోమని భరోసా ఇచ్చారు. ఫార్మాసిటీ రైతులందరికీ చట్టం అందరికీ ఒకే రకంగా వర్తిస్తుందని తెలిపారు. ఇంతకుముందు తీసుకున్న భూములకే ఫెన్సింగ్, సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ అధికారులు నిర్వహిస్తున్న భూ సర్వే ను అడ్డుకోవద్దని ఆర్డిఓ రైతులతో మాట్లాడారు. భూ సర్వే నిర్వహించకుండానే యాచారం తాసిల్దార్ అయ్యప్ప, ఆర్డీవో, రెవెన్యూ అధికారులు వెనిదిరిగారు. యాచారం తహసిల్దార్ కార్యాలయంలో ఫార్మాసిటీ నాయకులతో ఆర్డిఓ అనంతరెడ్డి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మాజీ సర్పంచ్ దూసరి రమేష్, బందే రాజశేఖర్ రెడ్డితో ఫార్మా భూముల పైన సమీక్ష నిర్వహించారు. పట్టా భూములు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కోసం తీసుకుంటుందని సమావేశంలో చెప్పారు. ఫార్మా రైతులు పరిహారం కోసం కృషి చేయాలని ఆయన సూచించారు. త్వరలోనే హైకోర్టు ఆదేశాల మేరకే పట్టా భూములు కూడా ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. ఫార్మా రైతులందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పెన్నిధి



### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్క్ నరసింహ

**యాచారం నేటి ప్రభాత సూర్య ( జులై 31)**
ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదల పెన్నిదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కునరసింహ అన్నారు. గురువారం అనంతరం.. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు మస్క్ నరసింహ, డైరెక్టర్ గులాం అక్బర్, బీసీ సెల్ మం డల అధ్యక్షుడు వరికుప్పల తిరుమలేష్ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మొత్తం 24 మంది, సుమారు 82 లక్షలు అందజేశారు. గ్రామాల వారిగా చిం తపట్ల, దెండి కొండల్ రెడ్డి,42 వేలు, మహమ్మద్ షరీఫ్ 21 వేలు, చౌదర్పల్లి అమరావత్ పద్మ 60 వేలు, పోలోజ్ బుగ్గ రాములు 18,500, అమరవాద్ గురు ప్రసాద్ 21 500, వేలు, గుణగల్ గౌతమ్ శ్రీనివాస్ 34 వేలు, కురు మిద్ద రుద్రావత్ అనిత 21 వేలు, మాల్ ముద్దం యాదమ్మ 60 వేలు, మంతన్ గౌరెల్లి శివరాల శిరీష 26 వేలు, నేనవత్ చండి 44 వేలు, కాట్రావత్ కిషన్ 57 వేలు, మేడి పల్లి కాసాని రమేష్ 7500, నల్లవెల్లి రామావత్ లచ్చ 28,500, ఓరుగంటి యాదమ్మ 19 వేలు, మార మల్లేష్ 34వేలు, కప్పరి అంజలి 17 వేలు, నంది వన పర్తి భీమన మోని శ్రీశైలం 31, వేలు, తమ్మలోను గూడ పోలోజ్ నరసింహ చారి 60 వేలు, చింతుల్ల గడ్డం నరసింహ 60 వేలు, నర్రె నవీన్ 48వేలు, కంకర్ల గణేష్ 28 వేలు, యాచారం సుమన్ 60 వేలు, కట్టెల ప్రియ 40 వేలు మొండి గౌరెల్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. వైద్య పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మోటె శ్రీశైలం, మస్క్ సిద్దు పాల్గొన్నారు.

## సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో కొనసాగుతోంది

### పల్లె రాజు, రఘునాథ్ రెడ్డి

**మంచిర్యాల జిల్లా, జులై 31 (నేటి ప్రభాతా సూర్య):**
క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని కాంగ్రెస్ పార్టీ క్యాతనపల్లి పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టీపీసీసీ సభ్యుడు రఘునాథ్ రెడ్డి అన్నారు.
గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో రూ.4.75 లక్షల డీఎంఎఫ్టీ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమాన్ని వారు నిర్వహించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గనుల శాఖ మంత్రి మరియు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ సహకారంతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు.ప్రజల నిత్యవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టామని వారు స్పష్టం చేశారు. ప్రతి వర్డ్‌లో సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, నివాసితులు పాల్గొన్నారు.

## బాలకార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా ( నిషేధంపై ) అవగాహన



**ఇబ్రహీంపట్నం- నేటిప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (జూలై 31)**

ముందుకు ఒక అడుగు బాలకార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా గొంతు కలిపే ప్రతి పౌరుడూ మార్పు దిశగా ఒక శక్తివంతమైన చిహ్నం అవుతారు.
ఆపరేషన్ ముస్కాన్-11 లో భాగంగా రాచకొండ పోలీస్ కమీషనర్ జి. సుధీర్ బాబు, ఐ.పి.ఎస్. ఆదేశానుసారం, రాచకొండ మానవ అక్రమ నిరోధక విభాగం ( ఏ హెచ్ టి యు), ఇబ్రహీంపట్నం డివిజన్ ముస్కాన్ ( స్మైల్ ) టీం అధ్వర్యంలో మంగళ్ పల్లి పరిధిలోగల కన్స్ట్రక్షన్ ఏరియాలో మేస్త్రీలకు, కూలీలకు అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం, వారి విద్యా అభివృద్ధికి తోడ్పడుదాం అనే నినాదంతో జరిగిన ఈ సదస్సులో ఇబ్రహీంపట్నం డివిజన్ ముస్కాన్ టీం సబ్ ఇనస్పెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ చైల్డ్ లేబర్ అంటే పిల్లలు చట్టబద్ధమైన వయస్సు కంటే తక్కువ వయస్సులో పని చేయడం, చట్టబద్ధమైన వయస్సు కంటే తక్కువ వయస్సులో పిల్లలు చేసే ఏదైనా పని చైల్డ్ లేబర్ అవుతుందన్నారు. సాధారణంగా, 14 లేదా 15 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు పనిలో ఉంటే, అది చైల్డ్ లేబర్ అవుతుంది. చట్టవిరుద్ధంగా పిల్లలను పనిలో పెట్టుకోవడం వారిచే పనులు చేయించడం వలన మానసిక, శారీరక రుగ్మతలకు లోనవుతారు. ఇది వారి ఆరోగ్యం, విద్య వారి శ్రేయస్సుపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. వారి భద్రత, అభివృద్ధికి హాని అవుతుంది. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ సహకరిస్తేనే బాలకార్మిక వ్యవస్థను సమూలముగా కూకటివేళ్ళతో పెకలించి బాలల హక్కులను కాపాడటం, వారి భవిష్యత్తును నిర్మించడం, వారి అభివృద్ధికి పూలబాట వేయగలం. బాలకార్మిక (నిషేధం మరియు నియంత్రణ) చట్టం 1986 ప్రకారం, 14 ఏళ్లలోపు లేదా అంతకంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను ప్రమాదకర వృత్తులలో నియమించడం ఖచ్చితంగా నిషేధించబడింది. బాలల భవిష్యత్తును కాపాడటమే సమాజ బాధ్యత. ఈ దిశగా బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, మరియు సమాజం మొత్తం కలిసికట్టుగా ముందడుగు వేయాలి. 14 ఏళ్ల లోపు పిల్లలెవ్వరూ కూడా శారీరక శ్రమకు గురయ్యే పనుల్లో పాల్గొనరాదు.పిల్లలు పాఠశాలలో చదివే వయస్సులో శ్రమించడం వల్ల వారి ఆరోగ్యం, అభివృద్ధి, విద్యా అవకాశాలు పూర్తిగా దెబ్బతింటాయి. ఇది వారికి మానసికంగా, శారీరకంగా నష్టాన్ని కలిగించగలదు. దేశ భవిష్యత్తు అయిన బాలలను కార్మికులుగా మార్చుడం అనేది నేరమే కాకుండా అనాగరిక చర్య.ఈ సందర్భంగా పిల్లలను పాఠశాలలకు పంపాలని, వారి హక్కులను కాపాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్, ఎన్ జి ఓస్ సిబ్బంది హాజరు అయ్యారు. మరియు ఇట్టి అవగాహనా సదస్సుకు సుమారు 50 మంది హాజరై విజయవంతం చేశారు.


## చింతపల్లి సాయినాధుని సేవలో ఎమ్మెల్యేలు



**చింతపల్లి- నేటి ప్రభాత సూర్య (జులై 31)**
రెండవ శిరిడీగా పేరు పొందిన చింతపల్లి మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీసాయినాథుని సేవలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఆలయ పాలకవర్గం, పూజారులు ఎమ్మెల్యేలను సాధారంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి సాయినాధుని చిత్రపటాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంగరేకుల నాగభూషణం, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, మాజీ ఎంపిపి కొండూరు భవాని పవన్ కుమార్,హరినాయక్, మాస భాస్కర్, అంగిరేకుల గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి అడిషనల్ ఎస్పీ పదవి విరమణ మహోత్సవం

**హాజరైన ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ నాయకులు.**




**ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (జులై 31)**
సంగారెడ్డి అడిషనల్ ఎస్పి ఏ . సంజీవరావును పదవీ విరమణ మహో త్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ హాజరయ్యారు. అదేవిధంగా ఇబ్రహీం పట్నం నుండి నాయకులు హాజరై గజ మాల, శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపిన కాంగ్రెస్ లీడర్ లయన్ కె.వి రమేష్ రాజు (మాజీ జైల్ అడ్వైసరీ మెంబెర్ ). ఈ కార్యక్రమం లో ఆయన వెంట మాజీ మార్కెట్ చైర్మన్ ఇందిరాల రమేష్, కప్పరి చందు, మూడు మండలాల లీడర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఒకవరం



**ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (జూలై 31)**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని పలువురు లబ్ధిదారులకు గురువారం ఉదయం తొర్రూరు క్యాంపు కార్యాలయంలో సీ ఏం ఆర్ ఎఫ్ చెక్కులు అందించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరా చారి, తుర్క యంజాల్ మునిసిపల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొత్తకురుమ మంగమ్మ శివకుమార్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులువెదిరె సికిందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం ప్రభుత్వ పాఠశాలకు గ్రీన్ బోర్డులు పంపిణీ



**ఇబ్రహీంపట్నం -నేటిప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (జులై31)**
బి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి ఉప్పరిగూడ మాజీ సర్పంచ్ బూడిద రామ్ రెడ్డిచే గురువారం గ్రీన్ బోర్డులు పంపిణీ చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో ఇబ్రహీంపట్నం, యాచారం, మంచాల, అబ్దుల్లాపూర్ మెట్టు మండలాల లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఉప్పరిగూడ మాజీ సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి సుమారు ( 400000 )నాలుగు లక్షల రూపాయల తో గ్రీన్ బోర్డులు అందించడం జరిగింది. ఇందుకుగాను ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థుల ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు దాత బూడిద రామ్ రెడ్డి తోమాట్లాడడం జరిగింది. అనంతరం హెడ్ మాస్టర్ వెంకట్ రెడ్డి,టీచర్ సురేష్, ఉపాధ్యాయులు కలిసి బూడిద రామ్ రెడ్డి చేసినటువంటి సహాయానికి సత్కారం చేసారు.

# మండల స్థాయిలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలి

### జిల్లా అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్.






**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్- నేటి ప్రభాత సూర్య (జులై 31)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి పెండింగ్లో ఉన్న వాటిని పరిష్కరించేందుకు మండల స్థాయిలో ప్రత్యేక బృందాన్ని నియమించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సంబంధిత అధికారిని ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఇందిరమ్మ ఇండ్లు, పాఠశాలలు, హాస్టల్స్, వసతి గృహాలలో మౌలిక వసతులు, వ్యవసాయం, పారిశుద్ధ్యం, వన మహోత్సవంపై జిల్లా అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్థలం ఉండి ఇండ్లు లేని అర్హులైన వారందరికి సాంక్షన్స్ ఇవ్వాలని, గతంలో రుణాలు తీసుకుని, ప్రస్తుతం అర్హులుగా ఉన్న వారికి అవగాహన కల్పించాలని, పీఎం ఆవాస్ యోజన రూరల్ / అర్బన్లో ఎల్1 కింద అర్హులైన వారందరిని వెంటనే నమోదు చేయాలని, ముఖ్యంగా ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా కొనసాగాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. అదే విధంగా వర్షాకాలం నేపథ్యంలో ఆయా మండల కేంద్రాలలోని గోదాములలో అవసరమైన యూరియా ఎరువులు వంద శాతం అందుబాటులో నిల్వ ఉండేలా చూసుకోవాలని, ఎక్కడ కూడా కొరత లేకుండా, రైతులు రోడ్లపైకి వచ్చే పరిస్థితి రావొద్దని ఆయన వ్యవసాయ శాఖ అధికారికి సూచించారు. జిల్లాలోని పాఠశాలలు, హాస్టల్స్, సంక్షేమ వసతి గృహాలలో ఎలాంటి సమస్య వచ్చినా సహించేది లేదని, ఏదైనా సమస్య వస్తే సంబంధిత శాఖ అధికారిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. నాణ్యమైన ఆహారం, త్రాగునీటి సమస్య రాకుండా ఎప్పటికప్పుడు చూడాలని, త్రాగు నీటి సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే సమస్యను పరిష్కరిస్తామని, అందుకు సంబందించి నిధులు కూడా విడుదల చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. సంక్షేమ హాస్టళ్లలో కూరగాయలు నిల్వ చేయకుండా రెండ్రోజులకు ఒకసారి తెచ్చుకోవాలని, వంట గదిని పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతను ఆయా ఎంఈఓలు పర్యవేక్షించాలన్నారు. వన మహోత్సవం కార్యక్ర మంలో భాగంగా ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని, జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలని, ప్రత్యేకించి ఆయా శాఖలకు కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో, పల్లె ప్రకృతి వనాలలో వంద శాతం మొక్కలు నాటాలని, వర్షాలు కురుస్తున్నందున ఆ మొక్కలు పెరిగే అవకాశం ఉందని, సరైన సమయంలో మొక్కలు నాటాలని అన్ని శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో డీఆర్డీ సంగీత, డీఆర్డీఏ పీడీ శ్రీలత, పీడీ హౌసింగ్ నాయక్, వ్యవసాయ శాఖ అధికారి ఉష, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఇన్ స్పెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన నాయకులు




**ఆదిభట్ల, నేటి ప్రభాత సూర్య:**
ఆదిభట్ల నూతన ఇన్ స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన బి. రవి కుమార్‌ను తుర్కయంజాల్ గ్రామ మాజీ ఇంచార్జ్ సర్పంచ్ చెవుల దశరథ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతి భద్రతల ను కాపాడుటకు మావంతు సహకరిస్తామని పేర్కొన్నారు. మేతరి అశోక్, చంద్రకాంత్, జగన్, ఆచారి, కార్తీక్ లు ఉన్నారు.

## 27వ వార్డులో 3.32 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం



### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా శంకుస్థాపన

**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 31):**
షాద్ నగర్ 27,వ వార్డులో అభివృద్ధికి మరో అడుగు ముందుకేశారు. వార్డులో 3 కోట్ల 32 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. మాజీ కౌన్సిలర్ విజయ మురళీమోహన్ (అప్పి) ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పనుల్లో సిసి రోడ్లు, ఓపెన్ డ్రైనేజీ వ్యవస్థ, తిరుమల కాలనీ పార్కు, న్యూ సిటీ కాలనీ పార్కు, వెంకటేశ్వర కాలనీలో పార్కు అభివృద్ధి పనులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగనూరు విశ్వం, మసూద్‌అలీ ఖాన్, అగనూరు బస్వం అప్ప, మంగ మధు, మంగ అశోక్, అంజయ్య గౌడ్, శుక్ర వర్ధన్ రెడ్డి, సరాఫ్ జగదీశ్వర్, అంజద్ ఘోరి, హైదర్ ఘోరి, జగన్ గౌడ్, పి. సందీప్ గౌడ్, జమీల్, జాంగిర్, సత్తయ్య, నిరటి వాసు, తదితరులు పాల్గొన్నారు.

## నియామక పత్రాలు అందజేత

**ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (జూలై 31)**



భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం మండల్ అధ్యక్షులు గోదల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వైష్ణవి గార్డెన్ లో గురు వారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలో గల వివిధ గ్రామాల బీజేపీ నాయకులకు మండల బాధ్యత నియామక పత్రాలు అందించడం జరిగింది. ఇందులో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలకు సముచిత స్థానం కల్పించడం జరిగిందన్నారు. ఎలిమినేడు గ్రామం నుండి కొట్టాముల మహేందర్ కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రతి గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బాధ్యతలు తీసుకున్నటువంటి ప్రతి నాయకునికి దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి దొంద రమణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మొగిలి గణేష్, మాజీ మండల అధ్యక్షులు దండె శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి...

- **దగ్గర ఉండి సమీక్షించిన మంత్రి సరిత , జిల్లా కలెక్టర్ శ్రీధర్**
- **పెన్షనర్ల కుటుంబ సభ్యులతో మాట్లాడిన మంత్రి**



**నేటి ప్రభాత సూర్య జోన్**
రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 1న జమ్మలమడుగు మండలంలో పర్యటించనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై గురువారం సాయంత్రం అధికారులతో కలిసి గూడెం చెరువు గ్రామాన్ని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు.

**పెన్షనర్ల కుటుంబ సభ్యులతో మాట్లాడిన మంత్రి...**

పర్యటన సందర్భంగా జిల్లా కలెక్టర్‌తో కలిసి గూడెం చెరువు గ్రామంలోని పెన్షనర్ల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి జీవన స్థితిగతులను జిల్లా ఇంచార్జి మంత్రి సవిత , ముఖ్యమంత్రి ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేశ్వర్లు , కమలాపురం ఎమ్మెల్యే పుత్తాకృష్ణచైతన్యరెడ్డి అడిగి తెలుసుకున్నారు.
గూడెం చెరువు గ్రామంలో టిడ్కో కాలనీ ఎదురుగా ఉన్న ఖాళీ మైదానంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి గారు పాల్గొనే ప్రజావేదిక సభ ఏర్పాట్లను పరిశీలించి అక్కడ సెక్యూరిటీ, నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ చర్చించారు.
అనంతరం ముఖ్యమంత్రి నిర్వహించే పార్టీ కేడర్ సమావేశం కోసం నానుబాల యల్లప్ప ఫంక్షన్ హాలు ను చేరుకుని అక్కడ భద్రతా ఏర్పాట్లపై అధికారులు, నాయకులకు జిల్లా కలెక్టర్ గారు సూచనలు ఇచ్చారు.

**హెలిపాడ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్...**

అంతకుముందు ముద్దనూరు రోడ్డులోని అంబవరం పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పక్కన ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ ను పరిశీలించి, ఆర్ అండ్ బి, పీఆర్ ఇంజనీర్లకు పలు సూచనలు ఇచ్చి.. నాయకుల లైన్ అప్ కోసం బారికేడ్ల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్ , సాయిశ్రీ గారు, చంద్ర మోహన్ , చిన్నయ్య , తహసీల్దార్ శ్రీనివాసులు రెడ్డి , పర్యాటక శాఖ, ఏపీ ఎస్పీడిసిఎల్, ఆర్డబ్ల్యూఎస్, పీఆర్, పోలీస్, సంబంధితఇంజనీరింగ్అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సిగ్రిగేషన్ మిషన్‌ను ప్రారంభించిన కమిషనర్ బాలకృష్ణ

### రీసైక్లింగ్‌తో మున్సిపల్‌కు ఆదాయం



**ఆదిబట్ల- నేటి ప్రభాత సూర్య :**
ఆదిబట్ల మున్సిపల్ పరిధిలోని కొంగరకలాన్ డంపింగ్ యార్డ్ లో తడి పొడి చెత్తను వేరు చేసేందుకు కోటితో ఏర్పాటు చేసిన సిగ్రిగేషన్ మిషన్ ను గురువారం ఆదిబట్ల మున్సిపల్ కమిషనర్ఎన్. బాలకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తడి పొడి చెత్తను రీసైక్లింగ్ చేయడంతో మున్సిపాలిటీకి ఆదాయం పెరుగుతుందన్నారు. తడి పొడి చెత్తను వేరువేరుగా వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డీ ఈ. స్వర్ణ కుమార్, శానిటరీ ఇన్ స్పెక్టర్ భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.


## ఎమ్మెల్యేని కలిసిన మంత్రి సరిత

**నేటి ప్రభాత సూర్య జోన్**
ఇటీవల గుండెకు శస్త్ర చికిత్స చేయించుకుని స్వగ్రామం కామనూరులో విశ్రాంతి తీసుకుంటున్న ప్రొద్దుటూరు శాసన సభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి ని రాష్ట్ర మంత్రి కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ,కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డిలు కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.

# బీజేపీ సీనియర్లకు "మార్కెట్" కుర్చీ దక్కేనా...?

- **మార్కెట్ "కుర్చీ" సీనియర్లకా... జూనియర్లకా ...?**
- **బీజేపీలో నేతల మధ్య లుకలుకలు**
- **జూనియర్‌లకు ప్రాధాన్యత.. సీనియర్లకు మొండిచెయ్యి**

**నేటి ప్రభాత సూర్య జోన్**
బద్వేలు కమలం నేతల మధ్య లుక లుకలు ఉన్నాయా? నేతల మధ్య వివాదాలు ఉన్నాయా? బయటకు ఒకటి,లోపల ఒకటి ధోరణి ఉందా? అంటే అవుననే సంకేతాలు కమలంలో తాజాగా జరుగుతున్న పరిణామాలు ఇదే అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. బద్వేలు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని కూటమి తరపున బీజేపీకి కేటాయించారు. అయితే ఆది నుంచి బీజేపీ పార్టీలో అనేక కష్టనష్టాలు ఎదుర్కొంటు పార్టీ బలోపేతానికి పనిచేస్తూ ఉన్న సీనియర్ నేతలతో మాట మాత్రంగానైనా చర్చించకుండానే రెండు మూ డేళ్ల క్రితం పార్టీలో చేరిన జూనియర్ల పేర్లు జిల్లా కమిటి సిపారస్సు చేయటం భావ్యమా అంటూ లోలో పల సీనియర్లు మధనపడుతున్నట్లు గుసగుసలు విని పిస్తున్నాయి. ఆర్.ఎస్.ఆర్, ఎబివిపి, విహెచ్ పి, వాటిల్లో పని చేసి వారికి పార్టీ పదవులు దక్కడం లే దని గోడు వెళ్లబోసుకున్నట్లు తెలుస్తోంది. రెండు, మూడేళ్ళ కిందట పార్టీలో చేరిన కొత్త వ్యక్తులను తెరపైకి తెచ్చి అంత ప్రాధాన్యత ఇవ్వడానికి ప్రధాన కారణం కరెన్సీనా? లేక జిల్లా నేతల సిపారస్సునా? అనేది వారిలో గుబులు రేకెత్తేలా చేస్తున్నాయా ? బద్వేలు బీజేపీ అసెంబ్లీ కన్వీనర్‌గా ఉన్న బిజివేముల భాస్కర్ రెడ్డి అనే వ్యక్తికి క్షేత్రస్థాయిలో ప్రజా సం బందాలు లేవు, కేవలం రితీష్ రెడ్డికుటుం భంతో సంబంధాలు కలిగి ఉంటారని వారి కుటుంబం కోసం పాటుప డుతుంటారనేది గుసగుసల సారాంశం. బీజేపీ ఆఫీసుకు కూడా ఎప్పుడో ఒకసారి వచ్చిపోతుంటారని, జడ్పీటీసీ ఎన్నికల్లో వైస్సార్సీపికి చెందిన వా రికి బి.ఫారాలు అమ్ముకుని, పార్టీని మోసం చేశారని ఆరోపణలు చక్కర్లు కొడుతున్నాయి. ఇంకా వీరి బామర్థులు, బంధువులు వైఎస్సార్సీపిలో ఉండగా కేవలం ఈయన ఒక్కరే బీజేపీలో పేరుకే ఉన్నట్లు తెలుస్తోంది. అలాంటి వ్యక్తి భార్య మహేశ్వరి ని రక్షరాస్యురాలు. ఈమె పేరును మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్‌గా నియామకం చేసేందుకు సిఫార్సు చేసినట్లు సమా చారం. ఆమెకు ఇస్తే మళ్ళీ వైస్సార్సీపికె పగ్గాలు ఇచ్చి నట్లు అవుతుందని బీజేపీ పార్టీలో కొందరు అంతర్గతంగా ఆరోపణలు బలంగా చేస్తున్నారు. భాస్కర్ రెడ్డి కుమార్తె బ్రహ్మంగారిమఠం మండల ఉపాధ్య క్షురాలుగా వైస్సార్సీపి తరుపున ఇప్పటికే ఉన్నట్లు సమాచారం. సంవత్సరం క్రితం బీజేపీపార్టీ లో చేరిన పోరుమామిళ్ల మండలానికి చెందిన నాగేంద్ర రెండు సాఫ్ట్వేర్ ఉద్యోగాలు చేస్తు అటు ఉద్యోగానికి, ఇటు పార్టీకి న్యాయం చేయలేకపోతున్నారనే విమర్శలు వచ్చిపడుతున్నాయి. అలాంటి



వ్యక్తికి బీజేపీ మండలా ధ్యక్ష పదవి రెండు సార్లు కట్టబెట్టడంలో ఆంతర్యం ఏమిటి అన్న ప్రశ్నలు సంధిస్తున్నారు. బీజేపీ పార్టీ కి ఆయనే న్యాయం చేయలేక పోతుంటేపార్టీ లో ఏలాం టి భాద్యతలు చేపట్టని ఆయన భార్య సుప్రజ బద్వేలు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ పద వికోసం సిపా రస్సు చేయడమే ఏమిటనే ప్రశ్నలు సంధిస్తున్నారు. ఇక్కడ సీనియర్లు కాదని, జూనియర్లకు అంత ప్రాధా న్యత ఎందుకు ఇవ్వాల్సి వస్తుందని సీనియర్లు అం తర్గతంగా గోడు వెళ్లబోసుకుంటున్నారు. పోరు మామిళ్ల మండల అధ్యక్ష స్థానంలో ఉన్న నాగేంద్ర పూర్తి స్థాయిలో కమిటీలను కూడా నియమించలేని వ్యక్తి, బీజేపీ పార్టీ సభ్యత్వం గ్రామాల్లో చేయకుండా కేవలం విశ్వకర్మ ట్రైనింగ్‌కు వచ్చిన వారి పేర్లు నమోదు చేసి, వారి సెల్లులకు వచ్చిన ఓటీపీలు నమోదు చేశారన్నారు. ఇంత ప్రాధాన్యత అవసరమా అంటూ మండిపడుతున్నారు. ఇప్పటికైనా సీనియర్లను గౌరవించి వారికి సముచిత స్థానం కల్పించి బద్వేలు నియోజకవర్గంలో బిజెపి బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## వైఎస్సార్‌సిపి జడ్పీటిసి అభ్యర్థులుగా రెండు నామినేషన్లు దాఖలు

**నేటి ప్రభాత సూర్య జోన్**
కడప జిల్లా పరిషత్ కార్యాలయంలో పులివెందుల జెడ్పీటీసీ స్థానానికి సంబంధించి నామినేషన్ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి , డిప్యూటీ సిఎం అంజాద్ భాషా ,జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి , మేయర్ సురేష్ బాబు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి , ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి , ఆధ్వర్యంలో జడ్పీటిసి అభ్యర్థి గా హేమంత్ రెడ్డి , ఉమాదేవిలు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ అంతకుముందు మహేశ్వర్ రెడ్డి నివాసం దగ్గరకు వచ్చిన కార్యకర్తలు, నాయకులు , ప్రజలతో పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి మాట్లాడారు.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

## క్రీడారంగం

# లేని నిబంధనలు అమలు చేస్తున్నారు

### పిచ్ క్యూరేటర్ పై గిల్ విమర్శలు



ద ఓవల్ పిచ్ క్యూరేటర్ లీ ఫోర్టీస్ పై భారత టెస్ట్ జట్టు కెప్టెన్ శుభమాన్ గిల్ ఫైరయ్యాడు. ఈ టూర్ లో నాలుగు టెస్టులు ఆడినప్పటికీ, ఫోర్టీస్ లా వేరే ఇతర మైదాన క్యూరేటర్ ప్రవర్తించ లేదని పేర్కొన్నాడు. మంగళవారం పిచ్ ను పరిశీలిస్తున్న భారత బృందం దగ్గరికి వచ్చిన ఫోర్టీస్.. పిచ్ ను రెండున్నర మీటర్ల దూరం నుంచి పరిశీలించాలని సూచించాడు. అలాగే గ్రౌండ్ మధ్యలోకి కూలింగ్ బాక్స్ తీసుకు రావద్దని కాస్త రూడ్ గా ప్రవర్తించాడు. దీంతో భారత హెడ్ కోచ్ గౌతం గంభీర్, ఫోర్టీస్ మధ్య వాగ్వాదం జరిగిన సంగతి తెలిసిందే. తామెప్పటి నుంచే క్రికెట్ ఆడతున్నామని, రూల్స్ విషయం తమకు చెప్పవద్దని గంభీర్ కాస్త ఘాటూగా బదులిచ్చాడు. దీనికి సంబంధించిన ఫూటేజీ సోషల్ మీడియాలో వైరలైంది. మాజీ క్రికెటర్లతో సహా,క్రికెట్ అభిమానులు ఈ సంఘటనపై షాకయ్యారు. గతంలో ఏ పిచ్ క్యూరేటర్ కూడా ఈ విధంగా ప్రవర్తించాలేదని మండి పడుతున్నారు. ఇక తాజాగా ఈ ఘటనపై గిల్ మాట్లాడుతూ.. తనకు తెలిసినంత వరకు పిచ్ ను రెండున్నర మీటర్ల దూరం నుంచి పరిశీలించాలనే రూల్ లేదని పేర్కొన్నాడు. తాము మాములు షూలను మాత్రమే ధరించామని, ఫోర్టీస్ ఇలా చెప్పడం సరికాదని వ్యాఖ్యానించాడు. స్పైక్స్ ఉన్న షూలను వేసుకున్నట్లయితే పిచ్ పాడయ్యే అవకాశం ఉంటుందని, తాము మాత్రం రబ్బర్ స్పైక్స్ లేదా బేర్ ఫూట్ తోనే ఉన్నామని, ఫోర్టీస్ ఇలా ఎందుకు చెప్పాడో అర్థం కాలేదని తెలిపాడు.అలాగే ఇప్పటివరకు ఆడిన నాలుగు టెస్టుల వేదికల క్యూరేటర్లు ఇలా ప్రవర్తించ లేదని గుర్తు చేశాడు. ఇక తొలి రెండు టెస్టుల వరకు సాఫీగా నడిచిన ఈ సిరీస్ ను మూడో టెస్టు నుంచి కాస్త ఉద్రిక్తంగా నడిచింది. ముఖ్యంగా రెండో ఇన్నింగ్స్ లో ఆట చివర్లో ఇంగ్లాండ్ ఓపెనర్లు బ్యాటింగ్ చేయడానికి రావడానికి తాత్సారం చేయడం, పదే పదే సమయం వృథా చేయడంతో గిల్ ఫైరయ్యాడు.

# ప్రో కబడ్డీ లీగ్‌కు రంగం సిద్ధం




ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్ ఘనంగా ప్రారంభమయ్యేందుకు రంగం సిద్ధమైంది. ఈసారి నాలుగు వేదికల్లో టోర్నీని నిర్వహించేందుకు ప్లాన్ రెడీ చేశారు నిర్వాహకులు. ఆగస్టు 29 నుంచి ప్రారంభం కానున్న ఈ లీగ్‌లో వైజాగ్, జైపూర్, చెన్నై, ఢిల్లీ అంతటా 12 జట్లు ట్రోఫీ కోసం తలపడతాయి. ఈ టోర్నమెంట్ ఆగస్టు 29న వైజాగ్‌లోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభం కానుంది. ఆరంభ మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్, తమిళ్ తలైవాస్ మధ్య మ్యాచ్ జరగనుంది.అదే రోజు రెండో మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్, పుణేరి పల్టన్స్ తలపడనున్నాయి. అయితే ఈ మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రో కబడ్డీ లీగ్ నిర్వాహకులు విడుదల చేశారు. దాదాపుగా ఏడేళ్ల తర్వాత వైజాగ్ వేదికగా మ్యాచ్‌లు జరగనున్నాయి. దీంతో అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.అయితే హోమ్ టీమ్‌అయిన తెలుగు టైటాన్స్ 2018లో చివరిసారిగా ఆరోస్థానాన్ని చేరినా.. ఆ తర్వాత జరిగిన అన్ని సీజన్లలో టేబుల్‌ల్లో అట్టడుగుకే పరిమితమైంది. ఈసారైనా బలంగా సత్తా చాటాలని తెలుగు టైటాన్స్ జట్టు ప్రణాళికలు రచి స్తుంది. వైజాగ్‌లో మ్యాచ్‌లు ముగిసిన తర్వాత రెండో భాగం జైపూర్‌లోని ఇండోర్ హాల్‌లో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. మూడో దఫా చెన్నై.. చివరిగా ప్లేఆఫ్ మ్యాచ్‌లు ఢిల్లీ వేదికగా జరగనున్నాయి. ప్రస్తుతం లీగ్ షెడ్యూల్ విడుదల చేసిన ప్రో కబ్బడ్డీ లీగ్ నిర్వా హకులు.ప్లే ఆఫ్స్ షెడ్యూల్‌ను త్వరలోనే రిలీజ్ చేయ నున్నారు. ఈ ప్రో కబ్బడ్డీ సీజన్ 12 ను స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ లేదా జియో హాట్‌స్టార్‌లో ప్రసారం చేయనున్నారు.

## విజయమే లక్ష్యంగా బరిలోకి ఇండియా

ఇంగ్లాండ్ తో జరుగుతున్న ఆఖరిదైన ఐదో టెస్టులో భారత్ తొలుత బ్యాటింగ్ చేయనుంది. టాస్ నెగ్గిన ఇంగ్లాండ్ జట్టు కెప్టెన్ ఒల్లీ పోప్ బౌలింగ్.. ఎంచుకున్నాడు. ఇక ఈ మ్యాచ్ లో ఎలాగైనా నెగ్గాలనే టార్గెట్ తో టీమిండియా బరిలోకి దిగుతోంది. ముఖ్యంగా ఈ మ్యాచ్ కోసం ఇరుజట్లు చాలా మార్పులు చేశాయి. భారత జట్టు గాయపడిన వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ స్థానంలో ధ్రువ్ జురెల్ ను ఆడిస్తోంది. అలాగే పేసర్లలో స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా, అన్షుల్ కాంబోజ్ స్థానంలో ప్రసిధ్ క్రిష్ణ, ఆకాశ్ దీప్.. శార్దూల్ ఠాకూర్ స్థానంలో కరుణ్ నాయర్ ను ఆడిస్తోంది. మరోవైపు ఇప్పటికే ప్లేయింగ్ లెవన్ ను ప్రకటించిన ఇంగ్లాండ్ జట్టు నాలుగు మార్పులు చేసింది. ఈ మ్యాచ్ లో విజయం సాధించి ఐదు టెస్టుల అండర్సన్ -టెండూల్కర్ ట్రోఫీని 3-1 తో కైవసం చేసుకోవాలని ఇంగ్లాండ్ భావిస్తోంది. మరోవైపు నాలుగో టెస్టును అద్భుత పోరాటంతో డ్రాగా ముగించిన భారత్.. సమరోత్సాహంతో ఈ టెస్టును కూడా నెగ్గి, సిరీస్ ను 2-2తో కైవసం చేసుకోవాలని పట్టుదలగా ఉంది.

# కేకేఆర్ జట్టు కెప్టెన్‌గా కేఎల్ రాహుల్?



ఇంగ్లండ్‌లో కేఎల్ రాహుల్ బ్యాట్ పరుగుల వర్షం కురిపిస్తోంది. ఈ సిరీస్‌లో ఇప్పటికే రెండు సెంచరీలు సాధించిన రాహుల్‌పై ఒక సంచలన వార్త బయటికొచ్చింది. ఐపీఎల్ 2026లో కేఎల్ రాహుల్ ఢిల్లీ క్యాపిటల్స్ బదులు కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున ఆడబోతున్నాడట. కేకేఆర్ జట్టు అతన్ని ఎలాగైనా ట్రేడ్ ద్వారా తమ స్క్వాడ్‌లోకి తీసుకోవాలని చూస్తోందని తెలుస్తోంది. గతంలో ఢిల్లీ క్యాపిటల్స్ రాహుల్‌ను రూ. 14 కోట్లకు కొనుగోలు చేసింది. అతను 13 ఇన్నింగ్స్‌లలో 539 పరుగులు చేశాడు. ఇప్పుడు ఈ కొత్త వార్త క్రికెట్ అభిమానులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు ఇప్పుడు మంచి కెప్టెన్ అవసరం. గత సీజన్‌లో జట్టుకు అజింక్య రహానే కెప్టెన్‌గా ఉన్నాడు, కానీ టీమ్ ప్లేఆఫ్స్‌కు చేరుకోలేకపోయింది, వారి ప్రదర్శన కూడా నిరాశపరిచింది. దీంతో కేకేఆర్ ఇప్పుడు భారీ మార్పులకు సిద్ధంగా ఉంది. అందుకే వారు కేఎల్ రాహుల్‌ను జట్టులోకి తీసుకొచ్చి కెప్టెన్‌గా చేయాలని భావిస్తున్నారు. కేఎల్ రాహుల్ కోసం కేకేఆర్ ఏకంగా రూ. 25 కోట్ల వరకు ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉందట. కేఎల్ రాహుల్ కేవలం ఒక మంచి బ్యాట్స్‌మెన్ మాత్రమే కాదు, అతను కెప్టెన్, వికెట్ కీపర్ పాత్రలను కూడా సమర్థవంతంగా పోషించగలడు. అందుకే కేకేఆర్ అతని కోసం ఇంత భారీ మొత్తాన్ని వెచ్చించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.ఐపీఎల్ 2025 వేలానికి ముందు కేకేఆర్ ఒక పెద్ద తప్పు చేసింది. టీమ్‌కు మూడో ఐపీఎల్ టైటిల్ అందించిన కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్‌ను కేకేఆర్ రిటైన్ చేసుకోలేదు. దీని పర్యవసానంగా, అయ్యర్ పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా మారాడు. అయ్యర్ వెళ్లిపోవడంతో కేకేఆర్‌కు పెద్ద నష్టం వాటిల్లింది. మొదట కెప్టెన్ మారాడు, ఆ తర్వాత టీమ్ ఆడే విధానం కూడా మారిపోయింది. గత సీజన్‌లో 14 మ్యాచ్‌లలో కేవలం 5 మ్యాచ్‌లలో మాత్రమే గెలవగలిగింది.ఇప్పుడు ఐపీఎల్ 2026కు ముందు, కేకేఆర్ తమ హెడ్ కోచ్ చంద్రకాంత్ పండిట్‌ను కూడా తొలగించింది. ఒకప్పుడు ఈ జట్టు బౌలింగ్ విభాగాన్ని పటిష్టం చేసిన భరత్ అరుణ్ కూడా లక్నో సూపర్ జెయింట్స్‌కు మారారు. ప్రస్తుతం కేకేఆర్ ఎలాగైనా కేఎల్ రాహుల్‌ను జట్టులోకి తీసుకొచ్చి టీమ్ బ్యాలెన్స్‌ను సెట్ చేసుకోవాలని చూస్తోంది.

## సినిమా

# మనమే కొట్టినాం..

### రష్మిక ట్వీట్

విజయ్ దేవరకొండ నటించిన 'కింగ్‌డమ్' విడుదలై, అద్భుతమైన స్పందనను అందుకుంటోంది. అభిమానులూ, ఇండస్ట్రీ వాళ్లు సోషల్ మీడియాలో హర్షధ్వానాలు చేస్తున్న వేళ, ఓ ఎమోషనల్ ట్వీట్ అందరినీ ఆకట్టుకుంటోంది. తాజాగా రష్మిక మందన్న 'నీకూ, నిన్ను ప్రేమించే ప్రతి ఒక్కరికి ఇది ఎంత ముఖ్యమో నాకు తెలుసు విజయ్.. మనమే కొట్టినాం కింగ్‌డమ్. అని ట్వీట్ చేసింది. ఈ మాటల వెనుక ఉన్న భావం సూటిగా హృదయాలను తాకుతుంది. విజయ్ దేవరకొండ ఎంతగా కష్టపడ్డాడో, ఈ సినిమా మీద ఆయనకు ఎంత నమ్మకంతో ఉన్నారో - అన్ని ఈ ట్వీట్‌లో స్పష్టంగా కనపడుతున్నాయి. ముఖ్యంగా 'మనమే కొట్టినాం' అన్న మాటలో గర్వం, భావోద్వేగం రెండూ సమపాళ్లలో ఉన్నాయి. తాజాగా ఈ ట్వీట్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతుంది. ఇక కింగ్‌డమ్ చిత్రం ప్రస్తుతానికి పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తోంది. విజయ్ కొత్తగా ఎంచుకున్న కథ, గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం, టె-క్నికల్ టీమ్ చూసినవాళ్లంతా సినిమా బ్లాక్ బస్టర్ అని చెబుతున్నారు.






# కింగడమ్‌కు హిమాన్షు కితాబు

స్టార్ కథానాయకుడు విజయ్ దేవరకొండ నటించిన కింగ్‌డమ్ చిత్రంను బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొడుకు హిమాన్షు రావు వీక్షించాడు. ఈ సినిమాపై ప్రశంసలు కురిపించాడు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో నా స్నేహితులతో కలిసి 'కింగ్‌డమ్' సినిమా చూశాను. ఒక థియేటర్‌లో ఇంత మంచి అనుభూతి పొందడం నాకు ఇదే మొదటిసారి!. స్క్రీన్ కూడా చాలా పెద్దగా ఉండడంతో, ప్రేక్షకులంతా సినిమాను బాగా ఎంజాయ్ చేస్తూ అరుస్తున్నారు. థియేటర్ వాతావరణం మొత్తం గూస్‌బంప్స్ తెప్పించేలా ఉండడమే కాకుండా. చాలా ఎనర్జీ కనిపించింది. అంటూ పోస్ట్ పెట్టాడు. కాగా ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.

# ప్రేక్షకులను ఆకట్టుకునేలా కింగ్డమ్ మూవీ

విజయ్ దేవరకొండ సినిమా వస్తుందంటే యువతలో అమితాసక్తి నెలకొంటుంది. వరుస సినిమాలు చేస్తున్నా, బాక్సాఫీస్ వద్ద మేజిక్ క్రియేట్ చేయడంలో తడబడుతున్నారు. ఈ నేపథ్యంలో గౌతమ్ తిన్ననూరితో కలిసి ఆయన చేసిన తాజా చిత్రం 'కింగ్డమ్' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అన్నదమ్ముల చుట్టూ తిరిగే గ్యాంగ్‌స్టర్ డ్రామా ఇది. తెలుగులో ఇలాంటి కథలు కొత్తేమీ కాదు కానీ, మిగతావాటితో పోలిస్తే దీనిలో అన్నదమ్ముల బంధం, ద్వీపంలో చిక్కుకుపోయిన ఓ తెగ నేపథ్యమే 'కింగ్డమ్'ను భిన్నంగా నిలుపుతుంది.




Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510. Editor: Polagoni Rajesh, epaper. www.prabhatha suryaa.com. Email. Prabhatasurya838 @gmail.com. PRGI REG NO.TGTEL/25/A0784.